

ఏన్కూరు మండలం జన్నారం, అరికాయలపాడు మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు

- రెండు రోజులుగా కురుస్తున్న వర్షం
- పత్తి, మెట్ట పంటలకు జీవం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు
- పాల్వంచలో అత్యధికంగా 85.5మి.మీ. వర్షపాతం
- వాగులకు చేరుతున్న కొత్త నీరు

4

ఉమ్మడి జిల్లాలో విస్తారంగా వాన

స్వల్పంగా పెరిగిన గోదావరి

- భద్రాచలం వద్ద పెరుగుతున్న నది
- 13.4 అడుగులకు చేరిన నీటిమట్టం



భద్రాచలం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరిగింది. ఇటీవల వరకు ఐదు అడుగులున్న గోదావరి నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ వచ్చి మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు 13.4 అడుగులకు చేరుకుంది. అనంతరం కొద్దిసేపు నిలకడగా ఉండి తిరిగి స్వల్పంగా తగ్గింది. కాగా కొన్ని నెలలుగా ఇసుక తిన్నెలతో దర్శనమిచ్చిన గోదావరి నదీ తీరం కొత్తనీటితో కళకళలాడుతోంది.



కొత్తగూడెంలోని ఎర్త్ సైన్సెస్ వర్సిటీ భవనం

'ఎర్త్ సైన్సెస్' ఇన్‌చార్జ్ వీసీగా యోగితారాణా



కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్‌సింగ్ భూ శాస్త్ర విశ్వవిద్యాలయానికి (ఎర్త్ సైన్సెస్)కు ఇన్‌చార్జ్ వైస్ చాన్స్‌లర్‌గా.. రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీ పరిధిలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌గా కొనసాగుతున్న ఈ కళాశాల ఎర్త్‌సైన్సెస్ యూనివర్సిటీగా మారనుంది. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి పథమ వీసీగా యోగితారాణా బాధ్యతలు స్వీకరించనున్నారు. కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ వర్సిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.జగన్మోహన్ రాజు మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.



'బఫర్'లో బరితెగింపు!

- బక్కచిక్కుతున్న మొర్రేడు వాగు
- ప్రవాహ ప్రాంతాన్ని కబ్జా చేసి బహుళ అంతస్థుల నిర్మాణాలు
- నిషేధిత స్థలంలో అక్రమంగా భారీ భవంతులు

4



'స్థానికం'లో సత్తా చాటేలా..

- శ్రేణులను సన్నద్ధం చేస్తున్న హస్తం అధిష్ఠానం
- నేడు లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సమావేశాలు
- 4న హైదరాబాద్‌లో జరిగే ఖర్గే సభపై దృష్టి
- గ్రామ, మండల స్థాయి కేడర్‌కు ఆహ్వానాలు

ఖమ్మం, జూలై 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తాచాటేలా కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, మునిసిపల్, సహకార సంఘాలకు వరుసగా ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే ఈనెల 4న హైదరాబాదులో లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగే సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హాజరై దశ, దిశ నిర్దేశం చేయనున్నారు. ఇందుకోసం జిల్లాల వారీగా గ్రామ, మండలస్థాయి కేడర్‌ను ఆ సభకు తరలించేలా ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీతోపాటు జిల్లా కమిటీలు దృష్టి సారించాయి. లోక్‌సభ నియోజకర్గాలవారీగా బుధవారం ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయాల్లో సన్నాహక సమావేశాలు జరగబోతున్నాయి. ఈ సమావేశాలకు జిల్లా కాంగ్రెస్



ప్రజాప్రతినిధులు, నాయకులు, ముఖ్యకార్యకర్తలు హాజరై హైదరాబాదులో జరిగే ఖర్గే సభకు ముఖ్యకార్యకర్తల తరలింపునకు తీసుకోవాల్సిన ఏర్పాట్లపై చర్చించబోతున్నారు.

ఇందుకోసం పీసీసీ ఉపాధ్యక్షులను, ప్రధాన కార్యదర్శులను లోక్‌సభ నియోజకవర్గాల వారీగా కన్వీనర్లుగా, ఇన్‌చార్జ్‌లుగా నియమించారు. ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గానికి పీసీసీ ఉపాధ్యక్షుడు పి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి ఇన్‌చార్జ్‌గా నియమించగా పీసీసీ ప్రధాన కార్యదర్శులుగా ఉన్న చకిలం రాజేశ్వరరావు, పీసరి మైపాల్‌రెడ్డి. దైదా రవీందర్, సహాయ ఇన్‌చార్జ్‌లుగా నియమించారు. వీరు జిల్లాకాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం జరిగేసమావేశానికి హాజరవుతున్నారు. కాగా మహబూబ్బాపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావును నియమించారు. లోక్‌సభ నియోజకవర్గ సహాయ ఇన్‌చార్జ్‌లుగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, మద్దినేని బేబి స్వర్ణకుమారి, నాగసీతారాములును నియమించారు. వీరు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం జరిగే హాజరవుతున్నారు.

ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కనీసం 500మందిని హైదరాబాద్‌లో జరిగే సభకు తరలించేందుకు కృషిచేస్తున్నారు. ఏడాదిన్నర కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, చేస్తున్న పనులను ఖర్గే సభలో తెలియచేసి కేడర్‌ను స్థానిక ఎన్నికలవైపు సన్నద్ధం చేయడంపై దృష్టిసారించింది. రాబోయే ఎన్నికల్లో వర్గాలకు అతీతంగా గెలుపే లక్ష్యంగా ఇప్పటినుంచే కార్యకర్తలు, నాయకులను సంసిద్ధం చేస్తున్నారు. గ్రామ, మండల స్థాయి కేడర్‌ను విధిగా పార్టీ సభలో భాగస్వామ్యం చేసేందుకు అవసరమైన తరలింపు ఏర్పాట్లను కూడా ముమ్మరంగా చేస్తోంది.



డీఎంహెచ్‌వోను సన్మానిస్తున్న కలెక్టర్ అనుదీప్

డాక్టర్లు చిత్తశుద్ధితో పనిచేయాలి

- వైద్య రంగంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి
- జాతీయ వైద్యుల దినోత్సవంలో ఖమ్మం కలెక్టర్ అనుదీప్

ఖమ్మం కలెక్టరేట్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్లు చిత్తశుద్ధితో పనిచేసి వైద్య రంగంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకాంక్షించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని, సేవాభవంతోనే ఈ వృత్తిని నిర్వర్తించాలని, వ్యాపార దృష్టితో చూడకూడదన్నారు. ఎన్ని ఆస్తులున్నా ఆరోగ్యంగా లేకుంటే అంతా వృథాయేనని, అలాంటి ఆరోగ్యాన్ని ప్రతీ ఒక్కరికి అందించాలనే ఉద్దేశ్యంతో వైద్యులు తీవ్రమైన (మిగతా 4వ పేజీలో)



మూడు నెలల బియ్యం.. పంపిణీ పూర్తి

- ఖమ్మం జిల్లాలో 97.80శాతం, భద్రాద్రి జిల్లాలో 94.61శాతం..
- రేషన్ తీసుకోని వారికి ఆగస్టు వరకు లేనట్టే..

ఖమ్మం, జూలై 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : వర్షాలు.. వరదలు.. ఇతర విపత్కర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఈ సారి మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి అందించాలని ఆదేశాలిచ్చింది. దీంతో ఇటు ఖమ్మం.. అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మూడు నెలల రేషన్ పంపిణీని విజయవంతంగా పూర్తి చేశారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యం పంపిణీని జూన్ నెలంతా ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు. ఆ మేరకు డీలర్లు కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలో సమృద్ధిగా సన్నబియ్యం నిల్వలు ఉండడంతో ఎక్కడా కొరత, ఇతర ఇబ్బందులు రాకుండా పంపిణీ ప్రక్రియను పూర్తిచేశారు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లాలో 97.80శాతానికి పైగా కార్డుదారులు రేషన్ బియ్యం తీసుకున్నారు. ఖమ్మం జిల్లా పరిధిలో మొత్తం 4,15,905 రేషన్‌కార్డులుండగా 3,75,746 మంది మొత్తం 1,26,04,634 కిలోల బియ్యాన్ని తీసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 2,97,189 రేషన్‌కార్డుదారులుండగా.. 1,72,87,335 కిలోల బియ్యాన్ని కేటాయించారు. 1,63,57,209 కిలోలు 94.61శాతం పంపిణీ జరిగింది. రేషన్ బియ్యం మళ్లీ ఆగస్టు వరకు పంపిణీ ఉండదని అధికారులు ఇప్పటికే వెల్లడించారు.

కొన్నిచోట్ల బేరసారాలు

ఈసారి మూడునెలల కోటా ఒకేసారి ఇవ్వడంతో కొందరు రేషన్ డీలర్లు కార్డుదారుల నుంచి దొంగచాటుగా బియ్యం కొనుగోలు చేసినట్టు తెలుస్తోంది. గతంలో దొడ్డుబియ్యం కిలో రూ.6 నుంచి రూ.8 ఉండగా ఇప్పుడు రూ.10నుంచి రూ.15 చెల్లించి డీలర్లు నేరుగా లబ్ధిదారుల వద్దే కొనుగోలు చేసినట్టు సమాచారం. మొదటి నెల పంపిణీలో పెద్దగా డబ్బులకు బియ్యం అమ్మకపోగా ఈసారి సొంత ధాన్యం పండుతున్న రైతులు రేషన్ బియ్యాన్ని దొంగచాటుగా విక్రయించారు. డీలర్ల నుంచి డబ్బులు తీసుకుని రేషన్ ముట్టినట్టుగా ధ్రువీకరణ ఇచ్చారు. దీంతో సన్నబియ్యం వ్యాపారం కూడా గప్‌చుప్‌గా నడిచింది. అయితే కార్డుదారులు నేరుగా డీలర్లకు బియ్యం అమ్మడం వల్ల అధికారులు కూడా పట్టుకోలేకపోతున్నారు. ఇదిలాఉంటే రేషన్‌బియ్యం బదులు నగదు ఇస్తే అక్రమాలను అరికట్టవచ్చని కొందరు కార్డుదారులు కోరుతుండటం గమనార్హం. ఇక రేషన్‌లో ఇచ్చే సన్నబియ్యాన్ని వ్యాపారులు సూపర్‌మార్కెట్లలో కిలో రూ.50కు విక్రయాలు సాగిస్తున్నట్టు తెలుస్తోంది.

కాంగోలో భద్రాద్రి జిల్లా వాసి దుర్మరణం

- విధి నిర్వహణకు వెళ్లిన క్రమంలో రోడ్డు ప్రమాదం
- లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్‌కాలనీలో విషాదం



సయ్యద్ అనీస్ (ఫైల్)

లక్ష్మీదేవిపల్లి, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ రీత్యా పదేళ్ల క్రితం దుబాయ్ వెళ్లిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్‌కాలనీ గ్రామపంచాయతీకి చెందిన సయ్యద్ అనీస్(45) కాంగోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. ఈ సంఘటన భారత కాలమాన ప్రకారం మంగళవారం సాయంత్రం జరగ్గా.. విషయం తెలుసుకున్న ఇక్కడి ఆయన తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటనకు సంబంధించిన వ వివరాలివీ.. సయ్యద్ అనీస్ పదేళ్ల క్రితం దుబాయి వెళ్లి అక్కడ ఓ నిర్మాణరంగం కంపెనీలో పని చేస్తున్నాడు. ఈ క్రమంలోనే విధినిర్వహణలో భాగంగా ఇటీవల కాంగో వెళ్లిన ఆయన అక్కడ నిర్మాణ పనుల పర్యవేక్షణకు గాను కారులో వెళుతుండగా మంగళవారం సాయంత్రం ఓ గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడిక్కడే మృతిచెందారు. అనీస్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మృతుడి తండ్రి సయ్యద్ అక్రమ్ సింగరేణి విశ్రాంత ఉద్యోగి కాగా ఆయనకు ఇద్దరు కుమారులున్నారు. వారిలో అనీస్ పెద్దకుమారుడు. ప్రమాదం గురించి అక్కడి పోలీసులు అనీస్ కుటుంబసభ్యులకు తెలిపారు. కుమారుడి మరణ వార్త విని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. డీఎస్పీ రెహమాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు.

ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

- ఖమ్మంలో సర్టిఫికెట్ల పరిశీలనకు ఆన్‌లైన్ అడ్డంకులు
- రోజంతా సరిగా పని చేయని ఇంటర్‌నెట్
- గంటల కొద్దీ ఇబ్బందులు పడ్డ విద్యార్థులు, తల్లిదండ్రులు
- అర్ధరాత్రి వరకు కళాశాలలోనే అధ్యాపకులు
- 570మందికిగాను 510మంది స్ర్కూట్నీకి హాజరు

ఖమ్మం ఖానాపురం హవేలి/ చుంచుపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల ప్రవేశానికి సంబంధించిన ఎప్‌సెట్ 2025 సర్టిఫికెట్ల పరిశీలన మంగళవారం ఖమ్మంలోని ఎస్‌ఆర్‌బీజీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రారంభంమైందని కళాశాల ప్రిన్సిపాల్ మొహ్మద్ జాకీరుల్లా తెలిపారు. తొలి రోజు మొత్తం 570 మంది విద్యార్థులు స్లాట్ బుక్ చేసుకోగా, 510 మంది సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరయ్యారన్నారు. అయితే ఉదయం 9 గంటల నుంచి సర్టిఫికెట్ల పరిశీలన ప్రారంభం కాదా.. 11గంటలకు ఆన్‌లైన్‌లో సమస్యలు ఏర్పడ్డాయి. దీనిపై నెట్ నిర్వాహకులకు ఫిర్యాదు చేసినా సాయంత్రం వరకు సమస్యను పరిష్కరించకపోవటంతో ఉదయం వచ్చిన విద్యార్థులు రాత్రి వరకు కళాశాలలోనే ఉండాల్సి వచ్చింది. ఆ సమయంలో కొందరు అధ్యాపకులు, కోఆర్డినేటర్ ల్యాప్‌టాప్‌లకు మొబైల్ ఫోన్ల నుంచి నెట్ తీసుకున్నారు. ఓటీపీ ఆలస్యం అవడంతో ఖమ్మానికి చెందిన విద్యార్థులను ఉంచి దూరప్రాంతాల వారిని పంపించారు. వారిని బుధవారం ఉదయం వచ్చి ఓటీపీ చెప్పి ఆన్‌లైన్ రసీదు తీసుకెళ్లాలని సూచించారు. ఇక విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేందుకు కోఆర్డినేటర్‌తోపాటు అధ్యాపకులు అర్ధరాత్రి వరకు కళాశాలలో ఉన్నారు. తొలిరోజు నెట్ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడటంతో.. బుధవారం నుంచి మరో నెట్ కనెక్షన్ తీసుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. రెండు నెట్ కనెక్షన్లతో ఇబ్బందులు లేకుండా సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహిస్తామని తెలిపారు. మరోవైపు మంగళవారం ఉదయం నుంచి వర్షం పడుతుండటంతో విద్యార్థులు మరింత ఇబ్బందులు పడ్డారు. ధ్రువ పత్రాల పరిశీలనా కేంద్రంలోకి కేవలం స్లాట్



ఖమ్మంలో సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

సమయానికి విద్యార్థులను మాత్రమే అనుమతించటంతో వారి వెంట వచ్చిన తల్లితండ్రులు, బంధువులు, స్నేహితులు గంటల కొద్దీ ఆరుబయటే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారికి కళాశాల భవనంలో ఓ గదిని కేటాయిస్తే బాగుండేదన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. నెట్ (మిగతా 4వ పేజీలో)

నేడు ఇద్దరు మంత్రుల పర్యటన



ఖమ్మం కలెక్టరేట్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉదయం 10గంటలకు రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామానికి చేరుకుని అక్కడ సీసీ రోడ్లకు, డ్రెయిన్లకు శంకుస్థాపన చేస్తారు. పండింతాపురం సంత వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. చిమ్మపూడి నుంచి మంచుకొండ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత ఉదయం 11గంటలకు సంజీవరెడ్డి భవన్‌లో జరిగే కార్యక్రమానికి హాజరవనున్నారు.

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్యాహ్నం 1.30కి సెక్రటేరియట్ నుంచి బయల్దేరి సాయంత్రం 4.30కి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ చేరుకుంటారు. అక్కడ పొన్నెకల్ నుంచి నర్సింహాపురం రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 5గంటలకు ఖమ్మం రూరల్ మండలం పోలీస్ స్టేషన్ ఆధునికీకరణ ప్రారంభిస్తారు. 5.30కి జలగం నగర్‌లో మున్నేరు కేబుల్ బ్రిడ్జి నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తారు. సాయంత్రం 6గంటలకు ఏదులాపురం మునిసిపాలిటీ ఆదిత్యనగర్ లింక్‌రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. గొల్లగూడెం- ముత్తగూడెం రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. 6.45కి ఆయన స్వగృహంలో బస చేస్తారు.



ఆరుబయట లైట్లు అమర్చని కస్తూర్బా బాలికల పాఠశాల

బాబోయ్.. చీకటి

- ఆళ్లపల్లి కస్తూర్బా భవనంలో కరెంటు పోతే అంధకారమే..
- రూ.3.35 లక్షలతో నిర్మించిన నూతన బిల్డింగ్
- ఆవరణలో ఏర్పాటు చేయని విద్యుత్ లైట్లు
- అందుబాటులో లేని జనరేటర్, ఇన్వర్టర్

ఆళ్లపల్లి, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఆళ్లపల్లి మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఆరుబయట విద్యుత్‌దీపాలు ఏర్పాటు చేయలేదు. కరెంటు పోయిన సందర్భంలో చిమ్మ చీకట్లతో విద్యార్థినులు, ఉపాధ్యాయులు భయపడుతున్నారు. రూ.3.35లక్షలతో కస్తూర్బా భవనాన్ని నిర్మించారు.

చీకట్లో భయం భయంగా..

కస్తూర్బా ప్రారంభం అనంతరం అనంతోగులో ఉన్న భవనం నుంచి శాశ్వత భవనంలోకి విద్యార్థినులను మార్చారు. అదే రోజురాత్రి నుంచే బాలికలకు, ఉపాధ్యాయులకు చీకటి సమస్య ప్రారంభమైంది. భవనంలో జనరేటర్, ఇన్వర్టర్ ఏర్పాటు చేయకపోవడంతో కరెంట్ పోతే బిక్కుబిక్కు మంటుంటున్నారు. బయట కనీసం చిన్న లైట్ కూడా లేకపోవడంతో, అపరిచితులు వస్తే గమనించే పరిస్థితి లేకుండా పోయింది. అసలే వర్షకాలం, అటవీప్రాంతంకావడంతో నిత్యం విద్యుత్ సమస్య ఎక్కువగా ఉంటుంది. భవనంలో 350మంది బాలికలు, 30 మంది ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు. భవనం గ్రామానికి దూరంగా ఉండటంతో భయాందోళనకు గురవుతున్నారు.

'బఫర్'లో బరితెగింపు!

- బిక్కుబిక్కుమంటున్న మొర్రేడు వాగు
- ప్రవాహ ప్రాంతాన్ని కబ్జా చేసి బహుళ అంతస్తుల నిర్మాణాలు
- నిషేధిత స్థలంలో అక్రమంగా భారీ భవంతులు
- అధికంగా విద్యాసంస్థల నిర్వహణ
- నోటీసులకే పరిమితమవుతున్న అధికారులు



మొర్రేడు వాగు ఒడ్డున భారీ భవనాలు

లక్ష్మీదేవిపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): కబ్జాకు కాదేది అనర్హం.. అన్నచందంగా మారింది లక్ష్మీదేవిపల్లిలోని మొర్రేడువాగు పరిస్థితి. అడిగే వారు లేకపోవడంతో ఏకంగా ప్రవహించే వాగునే కొందరు అక్రమార్కులు దర్జాగా కబ్జా చేస్తున్నారు. బఫర్ జోన్‌లో బహుళ అంతస్థుల భవనాన్ని నిర్మించారు. అధికారులు పదోపరకో అందుకుంటూ చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు సమాచారం. అధికారులు కేవలం నోటీసుల జారీకి మాత్రమే పరిమితమవుతూ విస్మరిస్తున్నారు.

లక్ష్మీదేవిపల్లి ఏజెన్సీ మండలంలోని మొర్రెడు వాగును అనుకుని నిర్మాణాలు జరుగుతున్నాయి. మండల పరిధిలో ప్రవహిస్తున్న మొర్రేడు వాగుకు అనుకుని కొందరు అనుమతుల్లేని అక్రమ నిర్మాణాలు చేపట్టారు. జిల్లా కేంద్రానికి అనుకుని ఉండటంతో లక్ష్మీదేవిపల్లి పరిధిలోని మొర్రేడువాగు పరిసర ప్రాంత భూములకు అధిక విలువ పలుకుతోంది. దీంతో గుడి నుంచి మొదలుకొని బడి, ఇతరత్ర వ్యాపారాల అనువుగా ఇష్టారాజ్యంగా అనుమతులేని బహుళ అంతస్థుల నిర్మాణాలు ఏజెన్సీ ప్రాంతంలో చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాల్లో విద్యాసంస్థలు..

అక్రమంగా నిర్మిస్తున్న బహుళంతస్థుల నిర్మాణాల్లో అధికంగా విద్యాసంస్థలు నిర్వహిస్తుండటం శోచనీయం. విద్యాసంస్థల పేరిట ప్రజల వద్ద నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తూ కోట్లకు పడగలెతున్నారు. మొర్రేడును అనుకుని ఉన్న ఈ భవంతుల్లో విద్యార్థుల భవితవ్యంపై తల్లిదండ్రులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుమార్లు వరదలు వచ్చినప్పుడు వాగును అనుకుని ఉన్న భవనాలు నేలకూలిన సంఘటనలు ఉన్నాయి. ఇంతా జరిగిన జిల్లా స్థాయి అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం గమనార్హం.

తగ్గుతున్న వాగు పరిధి..

అక్రమ నిర్మాణాలను చేపట్టిన పెద్దలకు అధికారులను మానేజ్ చేయడం పెద్దపనేమి కాదని ప్రజలనుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాగును అనుకుని భారీ నిర్మాణాలు చేపట్టడంతో వాగు పరిధి రోజురోజుకు తగ్గుతోందని, దీంతో వాగు ప్రవాహ దిశను మార్చుకుని మరోవైపుకు కోతగురి చేస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరదలు వచ్చినప్పుడు సమీప గ్రామాల్లోని ఇళ్లలోకి నీరుచేరుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం దూరం పాటించకుండా వాగుల పక్కకు నిర్మాణాలకు ఎవరు అనుమతుల ఇచ్చారని, ఇవి బఫర్ జోన్ పరిధిలోకి రావా... అంటూ ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. పెద్దవారికి ఒక న్యాయం పేదవారికి ఒక న్యాయమా అంటూ విమర్శిస్తున్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ దృష్టిసారించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, లేనిచో భవిష్యత్తులో ప్రమాదాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నారుమడిలో జాగ్రత్తలు

- యాజమాన్య పద్ధతులు ప్రధానం
- విత్తన శుద్ధి చేస్తే తెగుళ్లు దూరం
- కరిగెట్టు తయారీలో నైపుణ్యం అవసరం



వానాకాలం సాగు కోసం సిద్ధం చేసిన నారుమడి

ఖమ్మం వ్యవసాయం, జూలై1(ఆంధ్రజ్యోతి): అధునాతన వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తూ.. విత్తనశుద్ధి చేసి తగు జాగ్రత్తలతో వరి నారుమడి వేసుకుంటే అధిక దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుతం వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో వరిసాగు చేసే రైతులు నారు పోసుకునేందుకు కరిగెట్టు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ఏడాది వానాకాలంలో ప్రధానంగా బీపీటీ, తెలంగాణ సోనాతో పాటు వివిధ రకాల సన్నరకం వరి విత్తనాలను సాగు చేసుకోవడంతో దిగుబడి బాగుండడంతో పాటు ధాన్యం అమ్ముకునే విషయంలో ఇబ్బందులు ఉండవంటున్నారు.

విత్తన శుద్ధి తప్పనిసరి

నారు పోసే ముందు విత్తనశుద్ధి చేస్తే పలు రకాల కీటకాలు, తెగుళ్ల ఆశించకుండా నివారించుకోవచ్చు. కిలో విత్తనాలను 2.5 గ్రాముల కార్బండిజమ్‌తో కలిపి 24 గంటలు నానబెట్టాలి. లేదా కిలో విత్తనాలకు 3గ్రాముల కాస్టన్ మందు కలిపి మడిలో చల్లుకోవాలి. దీనివల్ల నారుమడిలో ఆకుతినే పురుగు, ఉల్లికోడు, ముప్ప పురుగు ఆశించకండా ఉంటాయి.

నారుమడి తయారీ

నారు పోయాల్సిన మడిని 10 నుంచి 12 రోజుల్లో మూడు దఫాలుగా దున్ని చదును చేయాలి. నీరు పెట్టడానికి, ఎక్కువైతే తీయడానికి అనుకూలంగా ఎత్తుగా నారుమడులు తయారు చేసుకోవాలి. ఎకరా పొలం నాటడానికి 500 చదరపు మీటర్ల నారుమడి అవసరం. 100 చదరపు మీటర్ల భూమికి 5 కిలోల విత్తనాలు వాడాలి. నారుమడికి 2 కిలోల నత్రజని, కిలో భాస్వరం, కిలో పొటాష్ ఉండే ఎరువులు వాడాలి. సేంద్రియ ఎరువులు, పశువుల ఎరువులను వాడితే తక్కువ ఖర్చుతో పాటు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చు.

నారులో కలుపు నివారణ

నారుమడిలో కలుపు నివారణకు ఎకరాకు బూటాక్లోర్ 1.5 లీటర్లు, 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 7 లేదా 8వ రోజున మడిలో నీటిని తొలగించి పిచికారీ చేయాలి. విత్తిన 10 రోజుల్లో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు సెంటు నారుమడికి 150 గ్రాముల చొప్పున వేయాలి. లేదా మోనో క్రోటోపాస్ 1.6 మి.లీ మందును లీటర్ నీటిలో కలిపి విత్తిన 10 రోజులకు పిచికారి చేయాలి.

ఇంగ్లీష్ టీచర్ పోస్టుకు దరఖాస్తులు

ఖమ్మం కలెక్టరేట్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ఇంగ్లీష్ కాంట్రాక్టు రెసిడెన్సియల్ టీచర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల లో 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థినులకు ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్‌గా పని చేయడానికి మహిళాఅభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని అన్నారు.

ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులను జూలై 8 సాయంత్రం 5.00 గంటల లోపు కార్యాలయ పని వేళల్లో ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం (ఐడీఓసీ, వీడీవోస్ పాలెం, రూమ్ నెం. ఎస్ 30) ఖమ్మంలో సమర్పించాలని ఆయన కోరారు.

జాతీయస్థాయి శిక్షణకు తిమ్మంపేట హెచ్‌ఎం

ములకలపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి విద్యా పరిశోధన శిక్షణకు తిమ్మంపేట హెడ్‌మాస్టర్ బి. శంకర్ ఎంపికయ్యారు. రజస్థాన్ రాష్ట్రం ఉదయపూర్‌లోని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ కేంద్రంలో ఈ నెల 16వ తేదీ నుంచి ఆగస్టు 5 వరకు జరిగే శిక్షణకు హాజరుకానున్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రదర్శన, ఆచారణాత్మక బోధన అనే అంశంపై ఇచ్చిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకోవడంతో జాతీయస్థాయి శిక్షణకు ఎంపిక చేశారు.

'నర్సరీ చట్టం'పై నిర్వాహకులకు అవగాహన

కొత్తగూడెం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మిరప, కూరగాయల నారు పెంచే నర్సరీ నిర్వహకులు చట్టాలపై అవగాహన ఉండాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. మంగళవారం ఉద్యాన, పట్టుపరిశ్రమల శాఖల ఆధ్వర్యంలో మిరప, కూరగాయల నారు పెంచే నర్సరీ నిర్వహకులకు కొత్త నర్సరీ నియంత్రణ నియామవళి 2017 చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడారు. నర్సరీలు అన్ని నాణ్యమైన, అధిక దిగుబడిని ఇచ్చే పంటల నారులను నర్సరీల్లో షెడ్ నెట్ కింద పెంచాలని అన్నారు. జిల్లాలోని 17,589 ఎకరాల విస్తీర్ణంలో రైతులు మిరప సాగుచేస్తున్నారని మిరప విత్తనం నుంచి 20 కోట్ల మిరప నారు ఉత్పత్తి జరుగుతుందన్నారు.

5 మెట్రిక్ టన్నులకు మించొద్దట..

- హద్దు మీరితే జైలు శిక్ష తప్పదట
- వ్యవసాయ, సహకారసంఘాల అధికారులకు హెచ్చరిక
- సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వాయిస్ మెసేజ్

వైరా, జూలై 1 (అంధ్రజ్యోతి): రోజుకు ఐదు మెట్రిక్‌టన్నులకు మించి యూరియా విక్రయిస్తే సహకార సంఘాల సెక్రటరీలకు జైలుశిక్ష, ఏవో, ఏడీఏలపై సస్పెన్షన్ వేటు అని హెచ్చరిస్తూ ఓ మహిళ గొంతుతో ఉన్న వాయిస్ మెసేజ్ ఖమ్మం జిల్లాలో వాట్సాప్ గ్రూపుల్లో హల్‌చల్ చేస్తోంది. దాంతో వ్యవసాయశాఖ, సహకార సంఘాల అధికారుల్లో కలకలం చోటుచేసుకుంది. రెండు, మూడురోజుల నుంచి ఈ వాయిస్ మెసేజ్ వాట్సాప్ గ్రూపుల్లో కలకలం సృష్టిస్తోంది. వాయిస్ మెసేజ్ లోని హెచ్చరికలు ఇలా ఉన్నాయి. ' ఒక్కో రైతుకు ఐదు యూరియా బస్తాలు మాత్రమే విక్రయించాలి. ఆరైతుకు మళ్లీ నెల తర్వాత మాత్రమే యూరియా ఇవ్వాలి. ప్రతి సొసైటీలో రోజుకు ఐదు మెట్రిక్ టన్నులకు మించి యూరియా అమ్మవద్దు. అలా అమ్మిన సొసైటీ సెక్రటరీలకు జైలుశిక్ష, ఏవో, ఏడీఏలపై సస్పెండ్ చేస్తాం, షోకాజ్ నోటీసులు జారీ చేస్తాం. యూరియా వాడకం తగ్గించేందుకు ఈ చర్యలు చేపట్టాం. ఇప్పట్లో యూరియా రాదు. వ్యాగెన్ల ద్వారా యూరియా వచ్చే పరిస్థితి లేదు. రోడ్డుమార్గాన వచ్చిన యూరియాను తగ్గించి రైతులకు విక్రయించాలి. ఈ హెచ్చరికలను విధిగా పాటించాలి. లేనట్లయితే చర్యలు తప్పవు. ఈ వాయిస్ మెసేజ్‌ను రిసీవ్ చేసుకున్నవారంతా వెంటనే ఓకే మేడం లేక, ఎస్ మేడం అని రిప్లయి ఇవ్వండి అంటూ ఆవాయిస్ మెసేజ్ కొనసాగింది.' ఈ సమాచారం మండల వ్యవసాయశాఖ అధికారుల ద్వారా మంగళవారం జిల్లా వ్యవసాయశాఖ అధికారి డి.పుల్లయ్య దృష్టికి వెళ్లింది.

స్వల్పంగా పెరిగిన గోదావరి నీటిమట్టం

భద్రాచలం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరిగింది. ఇటీవల వరకు ఐదు అడుగులున్న గోదావరి నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ వచ్చి మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు 13.4 అడుగులకు చేరుకుంది. అనంతరం కొద్దిసేపు నిలకడగా ఉండి తిరిగి స్వల్పంగా తగ్గింది. కాగా కొన్ని నెలలుగా ఇసుక తిన్నెలతో దర్శనమిచ్చిన గోదావరి నదీ తీరం కొత్తనీటితో కళకళలాడుతోంది.

డాక్టర్లు చిత్తశుద్ధితో పనిచేయాలి



కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహిస్తున్న దృశ్యం

(3వ పేజీ తరువాయి)

ఒత్తిడిలోనూ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ప్రశంసించారు. అనంతరం వైద్యులతో కలిసి కేక్ కట్ చేసిన కలెక్టర్.. సీనియర్ వైద్యులను ఘనంగా సన్మానించారు. డీఎంహెచ్‌వో కళావతి బాయి మాట్లాడుతూ కలెక్టర్ నేతృత్వంలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని, ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు కూడా ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, వైద్యులు డాక్టర్ కృపా ఉషశ్రీ, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, కార్యదర్శి జగదీష్, వైద్యులు డాక్టర్ బి.శ్రీనివాస్‌రావు, చందునాయక్, వెంకటరమణ, బెజవాడ సైదులు, బిందు శ్రీ, రామారావు, మోతియా, తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రచ్చ శ్రవణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ రమేష్, కోశాధికారి డాక్టర్ రత్న మనోహర్, పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు

ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

(3వ పేజీ తరువాయి)

సమస్య లేకుండ ఉంటే సమయానికి వెళ్లిపోయేవాళ్లమని పలువురు పేర్కొన్నారు.



భద్రాచలంలో సర్టిఫికెట్ పరిశీలనకు హాజరైన విద్యార్థులు

భద్రాద్రి జిల్లాలో 370 మంది హాజరు

2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎప్‌సెట్ ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ప్రక్రియ మంగళవారం రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభమైంది. తొలి రోజు 370 మంది అభ్యర్థురు హాజరయ్యారు. ఈ నెల 7వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా, వారికి సర్టిఫికెట్ పరిశీలన చేస్తున్నట్టు ఎప్‌సెట్ జిల్లా కో-ఆర్డినేటర్ బండి శ్రీనివాస్ తెలిపారు. నెల 8వ తేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని, 10వ తేదీ లోపు వెబ్ ఆప్షన్స్ చేసుకోవాలన్నారు. తొలి విడత సీట్ల కెటాయింపు 18వ తేదీన ఉంటుందన్నారు. సీటు పొందిన అభ్యర్థులు కళాశాలలో 22వ తేదీ వరకు రిపోర్ట్ చేయాలని లేని పక్షంలో ఆ సీటు రద్దు అవుతుందని స్పష్టం చేశారు. రెండో విడత ఈ నెల 25న, మూడో విడత వచ్చే నెల 5వ తేదీన ప్రారంభం కానున్నట్లు తెలిపారు. మంగళవారం వర్షంలోనే అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు.

జోరుగా రేషన్ దందా

- అక్రమ రవాణాకు అడ్డాగా ఏపీ సరిహద్దు గ్రామాలు
- పట్టించుకోని అధికారులు



రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డాగా మారిన ఏపీ సరిహద్దున గల చిన్నకోరుకొండి గ్రామం

కల్లూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ చౌకదుకాణాల నుంచి పేద ప్రజలకు అందాల్సిన బియ్యం పక్కాదారి పడుతున్నాయి. అందుకు నిదర్శనంగా ఆంధ్రా సరిహద్దున గల కల్లూరు మండలంలోని చిన్నకోరుకొండి, వెన్నవల్లి, తెలగావరం, మర్లపాడు రావికంపాడు, దారుగాబంజర గ్రామాల నుంచి రేషన్ బియ్యం అక్రమంగా తరలి వెళుతున్నట్లు సమాచారం. ప్రతి నెల చౌకదుకాణాల్లో నెల వారీగా పేద ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీ జరుగుతున్న సమయంలోనే అక్రమ వ్యాపార దందా జోరుగా సాగుతుంది. వ్యాపారులు ముందుగానే కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో కొంతమంది రేషన్ డీలర్లతో ఒప్పదం కుదుర్చుకొని వారి దుకాణాల నుంచే ఆర్ధరాత్రి సమయాల్లో గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా ఆంధ్రా వైపునకు తరలిస్తున్నట్లు సమాచారం. మరో వైపున మధిర ప్రాంతానికి చెందిన ఓ బడా వ్యాపారి కూడా ఈ రేషన్ బియ్యం అక్రమ రవాణాలో కీలక సూత్రధారి అని తెలిసింది. ఈ దందా రాత్రి పూట సమయాల్లో యథేచ్ఛగా సాగుతున్న పోలీసులు నిఘా వేయలేక పోతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇలా ప్రతి నెల క్వింటాళ్ల కొద్ది రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతున్న ప్రభుత్వ అధికారులు సరియైన దృష్టి సారించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. కల్లూరు పట్టణ ప్రాంతం నుంచి కూడా పలు రేషన్ షాపుల నుంచి రాత్రి పూట రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతున్నాయని తెలిసింది. మరో వైపున మండల రెవెన్యూ అధికారులకు ప్రతి నెల చౌకదుకాణాదారులు మామూళ్లు ముట్ట చెబుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

ఆంధ్రా సరిహద్దు గ్రామాలే కీలకం

ఆంధ్రా ప్రాంతంలో గల రాజుగూడెం, ఉటూకూరు, గంపలగూడెం తిరువూరు, నెమలితో పాటుగా మధిర ప్రాంతానికి చెందిన దళారులు ఈ దందాకు పాల్పడుతున్నారు. ఇంకాను పలువురు వ్యక్తులు రోజు వారిగా ద్విచక్రవాహనాలపై ఆంధ్రా సరిహద్దున గల చిన్నకోరుకొండి, దారుగాబంజర, పెద్దకోరుకొండి, వెన్నవల్లి, మర్లపాడు తదితర గ్రామాలకు వచ్చి రే షన్ బియ్యం ఇళ్ల వద్దకు వచ్చి నేరుగా కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. ఇలా కేజీ బియ్య ధర రూ.15 కు కొనుగోలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ రేషన్ బియ్యం అక్రమ దందా ప్రతి నెల లక్షల రూపాయిల్లో సాగుతున్నట్లు సమాచారం.

డీలర్ కీలక పాత్రపై అనుమానాలు

గత మార్చి నెలలో కల్లూరు మండలంలోని ఓ గ్రామంలోని రేషన్ షాపు నుంచి అక్రమంగా బియ్యం మాయమైన ఘటనలో సదరు షాపు డీలర్ హస్తం ఉందని ఆరోపణలు వినిపించాయి. ఆ సమయంలోనే సదరు డీలర్ పాత్ర లేకుండా ఆ గ్రామంలో రాత్రి పూట చౌకదుకాణంలో బియ్యం ఎలా మాయమైనాయని పలువురు చర్చించుకున్నారు. బియ్యం అక్రమ రవాణాకు ఆ గ్రామంలోని చౌకదుకాణం వద్దకు ఒకే సారి రెండు వ్యాన్లు వచ్చినాయి. అందులో బియ్యం అక్రమంగా తరలిస్తూ జరిగిన డీలర్ పాత్రపై అనుమానాలు రేకెత్తిన సరియైన దిశగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోలేక పోయారని అప్పట్లోనే ఈ విషయం చర్చనీయంశంగా మారింది. అయిన సదరు డీలర్‌ను సస్పెండ్ చేసే వరకే చర్యలు తీసుకొని అంతటితో అధికారులు వదిలివేశారు.

ఉమ్మడి జిల్లాలో విస్తారంగా వాన

ఖమ్మం, జూలై 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండురోజులుగా వానలు విస్తారంగా పడుతున్నాయి. ఈ వర్షాలు ముందస్తుగా వేసిన పత్తి, తదితర మెట్ట పంటలకు ప్రాణం పోస్తున్నాయి. పత్తి, కంది, పెసర పంటలతో పాటు వరి నారుమళ్లకు ఈ వర్షం ఉపయోగపడనుంది. పత్తి చేలు మొక్కలతో కళకళలాడుతున్నాయి. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో మంగళవారం ఉదయం 30.8మి..మీ.సగటు వర్షపాతం నమోదుకాగా కల్లూరులో అత్యధికంగా 62.2.మి.మీ, సత్తుపల్లి 57.2మి.మీ, కామేపల్లిలో 42.4మి.మీ, తల్లాడలో 39.4మి.మీ చొప్పున వర్షపాతం నమోదైంది. జిల్లాలో మిగిలిన అన్ని మండలాల్లో 20నుంచి 30మి.మీ వరకు సగటు వర్షం పడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా పలుచోట్ల భారీగా, కొన్నిచోట్ల స్వల్పంగా వర్షం పడింది. పాల్వంచలో 85.5మి.మీ. అత్యధిక వర్షపాతం నమోదవగా.. అన్నపురెడ్డిపల్లిలో 49.5మి.మీ., దమ్మపేటలో 34.0 మి.మీ., టేకులపల్లిలో 32.0మి.మీ.,అశ్వారావుపేట 35.0మి.మీ., జూలూరుపాడు 39.5 మి.మీ. చొప్పున వర్షపాతం నమోదైంది. వర్షాలతో కొన్నిచోట్ల వాగులకు కొత్తనీరు చేరుతోంది.

9,10 తేదీల్లో ఆధార్ క్యాంపులు: కలెక్టర్

- వివరాల నమోదు, సవరణలకు అవకాశం



చుంచుపల్లి కళాశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం/చుంచుపల్లి జూలై 1 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్‌కార్డులో అవసరమైన వివరాలు, సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మెగా ఆధార్‌క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9, 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచలో ఈ క్యాంపులు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆధార్‌కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలేని ఆయనసూచించారు. ఈ ఆధార్‌క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటిలో పేరుమార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగ మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నెంబర్ అప్డేట్ ఫొటో ఆప్డేట్, బయోమెట్రిక్ ఆప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయని తెలిపారు. ప్రత్యేకంగా 5 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పని సరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0-5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లనుజత చేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వార అప్డేట్ చేయవచ్చని, మరికొన్ని మాత్రం ఆధార్‌సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్‌నెంబర్ లేదా పుట్టిన తేదీ సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవ కేంద్రాల్లోనే చేయాలని కొన్ని సవరణల జీవితంలో ఒకసారే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఆధార్ డేటాలో ఏమైన సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లా వాసులు తప్పక ఈ మెగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

చుంచుపల్లి కళాశాల మరమ్మతులకు రూ.58 లక్షలు మంజూరు

చుంచుపల్లి, జూలై1(ఆంధ్రజ్యోతి): చుంచుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మాణ మరమ్మత్తులకు రూ.58 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ క్రమంలో మంగళవారం కళాశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించి పరిశీలించారు. కళాశాలలో అత్యవసరంగా చేయవలసిన మరమ్మత్తు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. సైన్స్ ప్రాక్టికల్స్, ఎలక్ట్రికల్, కంప్యూటర్ ల్యాబ్ సామాగ్రి, బాలురు, బాలికల మరుగుదొడ్లు, ఎలక్ట్రిసిటీ వైరింగ్, వాటర్ పైప్‌లైన్స్ పనులు, తరగతి గది తలుపులు , కిటికీలు, సీలింగ్ ఫ్యాన్లు తదితర వాటిని తనిఖీ చేసి నమోదు చేసుకున్నారు. పంచాయతీరాజ్ ఈ.ఈ శ్రీనివాస్‌కు తక్షణమే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కళాశాల ఆవరణలో ఉన్న చుంచుపల్లి ఉన్నత పాఠశాల పాత తరగతి గదులను, కిచెన్ షెడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కత్తి రమేష్, ఇంటర్మీడియట్ ఇన్చార్జ్ నోడల్ అధికారిని బి.సులోచనరాణి, చుంచుపల్లి హైస్కూల్ హెచ్‌ఎం సబితా, పంచాయతీరాజ్ డి.ఇ. నాగేందర్, కళాశాల అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై గ్రామసభలు నిర్వహించాలి: డీఆర్‌డీవో

కొత్తగూడెం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం సామాజిక భద్రతా పథకాలలో ప్రధాన్‌మంత్రి సురక్షా బీమా యోజన (పీఎంఎస్‌బీవై), ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన(పీఎమ్జీజేబీవై) పథకాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు, నమోదు చేసేందుకు జిల్లాలోని ప్రతి గ్రామంలో గ్రామసభలను ఈనెల 3నుంచి 10వరకు నిర్వహించాలని డీఆర్డీవో విద్యాచందన అ న్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జనసురక్ష పథకాలపై సమావేశం నిర్వహించారు. డీఆర్డీవో మాట్లాడుతూ.. దాత్రియాభాజాతీయాగ్రామ ఉత్కారక్ష అభియాన్ (డీఏ - జేజీయూఏ) జనసురక్ష పథకం అమలులో భాగంగా గ్రామాల పరిధిలోని 18నుంచి 70 సంవత్సరాలు కలిగిన వారిని గుర్తించి కేంద్రప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు గ్రామ సభలను నిర్వహించాలన్నారు. అనంతరం ఎల్‌డీఎం రాంరెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ప్రధానమైన బ్యాంకుల పరిధిలోని కమిటీ సర్వీస్ ప్రోవైడర్స్, ఫైనాన్షియల్ లిటరసీ కోఆర్డినేటర్స్, ఏపీఎంలు, సీసీలకు గ్రామ సభల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఏపీఎంలు, సీసీలు, కమిటీ సర్వీస్ ప్రోవైడర్స్, ఫైనాన్షియల్ లిటరసీ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్డీవో విద్యాచందన

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రణాళిక

» భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజ్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పోలీసు అధికారులు

కొత్తగూడెం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత కార్యక్రమం ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లాలో పటిష్ఠమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. మంగళవారం ఆపరేషన్ ముస్కాన్ ఎక్స్ ఎల్ అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతి సబ్ డివిజన్ పరిధిలో ఎస్ఐ, నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమించడం జరిగిందని తెలిపారు. పోలీస్‌శాఖతోపాటు ఇతర శాఖల అధికారులతో కలిసి సం యుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 5 ప్రత్యేక బృందాలు ఈ నెల రోజులపాటు ఆపరేషన్ ముస్కాన్ ఎక్స్‌ఎల్‌లో భాగంగా బాల కార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహిస్తామని తెలిపారు. గత జనవరిలో జరిగిన ఆపరేషన్ స్మైల్‌లో 40మంది పిల్లలను గుర్తించి రాష్ట్రంలోనే ఐదోస్థానంలో నిలిచిందని తెలిపారు. ఎక్కడైనా బాల కార్మికులను గుర్తిస్తే వెంటనే 1098, డయల్ 100, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం

» తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మేష్



సమావేశంలో మాట్లాడుతున్న హన్మేష్

ఖమ్మం సంక్షేమ విభాగం, జూలై 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం దశల వారీగా కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతుందని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం(టీయూసీఐ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షుడు ఎం. హన్మేష్ ఆరోపించారు. ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా 3వ మహాసభలు జిల్లా అధ్యక్షుడు పేరబొయిన వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. మహాసభలు జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ దశాబ్దాలుగా కార్మికులు అనేక ఉద్యమాలు, పోరాటాలు, అమరణ నిరసనదీక్షలు, ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కుల చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాల్గు లేబర్ కోడ్‌లతో హరించివేసిందన్నారు. అయితే కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం టీయూసీఐ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త ఉద్యమాలకు కార్యాచరణ జరుగుతుందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రభుత్వ సంస్థల ద్వారానే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూలై 9న దేశ వ్యాప్తంగా కార్మిక హక్కులపై సార్వత్రిక సమ్మెకు కార్మికులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాలో 1.5లక్షల భవన నిర్మాణ కార్మికులుంటే ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. దేశ సంపదలో కార్మికుల పాత్ర ఎంతో ఉందన్నారు. కార్మికులు నిరంతర శారీరకంగా శ్రమించటం ద్వారానే దేశం అభివృద్ధిలో ఉందన్నారు. టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రామయ్య మాట్లాడుతూ బైపాస్‌రోడ్డు, జడ్పీసెంటర్, గాంధీచౌక్, ప్రభాస్‌టాకీస్ సెంటర్లలో భవన నిర్మాణ కార్మికుల అడ్డాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్మికశాఖ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి గోస్ పుల్లయ్య, శీలం లెనిన్, గోడుగు విజయ్, నర్సింహారావు, కోయ్యల శ్రీనివాస్, సీవై పుల్లయ్య, శరత్, పుల్లారావు, ఎన్. వెంకట్, నర్సయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

15ఏళ్ల తర్వాత..

» గ్రామస్థుల పోరాటంతో తెరుచుకున్న బొమ్మరాజుపల్లి పాఠశాల
» పాఠశాలలో చేరిన 25 మంది విద్యార్థులు

పినపాక, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొమ్మరాజుపల్లి ప్రాథమిక పాఠశాల ఎట్టకేలకు మంగళవారం పునః ప్రారంభానికి నోచుకుంది. గత 15 ఏళ్ల క్రితం విద్యార్థులు లేక పోవడంతో పాఠశాలను విద్యాశాఖాధికారులు మూసివేశారు. ఇక్కడ ఉన్న రెండు ఉ పాధ్యాయ పోస్టులు సైతం వేరేచోటికి బదిలీ చేశారు. గత కొన్నేళ్లుగా గ్రామస్థులు పలుమార్లు పాఠశాల పునఃప్రారంభించాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. గ్రామంలో బడి ఈడు పిల్లలు పెరగడంతో గ్రామస్థులు తమ గ్రామంలోని పాఠశాలను తెరిపించేందుకు పలు ప్రయత్నాలు చేశారు. ఇటీవల గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కలిసి తమ సమస్యను విన్నవించుకున్నారు. స్పందించిన కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారులకు పాఠశాల తెరచేందు కు అనుమతులివ్వాలని, తగు ఆదేశాలిచ్చారు. కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశానుసారం గ్రామంలో పాఠశాలను పునః ప్రారంభించినట్లు ఎంఈవో కొమరం నాగయ్య తెలిపారు. కాగా పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు 25 మంది విద్యార్థులు పాఠశాలలో చేరారు. ముగ్గురు ఉపాధ్యా యులను నియమించారు.



పాఠశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు, గ్రామస్థులు

ఈ సందర్భంగా పాఠశాల ప్రారంభోత్సవంలో ఎంపీడీవో సునీల్‌కుమార్ మాట్లాడుతూ బొమ్మరాజుపల్లి గ్రామస్థుల పట్టుదలను, ప్రయత్నాన్ని అభినందించారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలల్లో నా ణ్యమైన విద్యతో పాటు, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తోందన్నారు. గ్రామం లో ఉన్న బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, ప్రైవేటు పాఠశాలలకు పంపవద్దని సూచించారు. అనంతరం గ్రామస్థులతో కలిసి శ్రమదానం చేసి, పాఠశాల పరిసరాలు, ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వరరావు, ఉ పాధ్యాయులు రామిరెడ్డి, నర్సింహారావు, శ్రీకాంత్, వీరభద్రం, మాజీ సర్పంచ్ నాలి మహేష్, సీఆర్పీ గిరిబాబు, సీసీఓ వెంకటేశ్వరరావు గ్రామస్థులు పాల్గొన్నారు.



పాఠశాల పరిసరాలను శుభ్రం చేస్తున్న గ్రామస్థులు

మత్తడి పోస్తున్న
వైరా నల్లచెరువు..

» స్వల్పంగా పెరిగిన రిజర్వాయర్ నీటిమట్టం



నల్లచెరువు నుంచి పొంగి ప్రవహిస్తున్న నీరు

వైరా, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీ పరిధిలోని సోమవరం నల్లచెరువు అలుగుల పైనుంచి వరద నీరు పొంగి ప్రవహిస్తుంది. గత నాలుగైదురోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో నల్లచెరువుకు భారీగా వరదనీరు వచ్చిచేరింది. ఆది, సోమవారాల్లో 70.40మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఐదు నుంచి ఆరు అడుగుల పూర్తి స్థాయి నీటిమట్టం కలిగిన నల్లచెరువుకు వరదనీరు వచ్చిచేరడంతో అలుగుల నుంచి వాగులోకి వరదనీరు పొంగి ప్రవహిస్తుంది. ఇదిలా ఉంటే వైరా రిజర్వాయర్ నీటిమట్టం స్వల్పంగా పెరిగింది. మూడు అంగుళాల వరదనీరు వచ్చి చేరింది. దాంతో 15.2అడుగులుగా ఉన్న నీటిమట్టం 15.5అడుగులుగా చేరుకుంది. పూర్తిస్థాయి నీటిమట్టం 18.3అడుగులు కాగా పూర్తిస్థాయి నీటిమట్టానికి మూడు అడుగుల దూరంలో ఉంది.

స్థానిక సమరానికి సిద్ధం కండి

» ఎంపీ రఘురాంరెడ్డి



సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి

లక్ష్మీదేవిపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండలం బంగారుచెలక, షైలారం, గట్టుమళ్ల, రేగళ్ల, లక్ష్మీదేవిపల్లి, చాతకొండ, సీతారంపురం, తెలగరామవరం, హేమచంద్రాపురం ఉమ్మడి పంచాయతీల పరిధిలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎంపీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళీ, తూము చౌదరి, పెద్దబాబులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ వార్డు సభ్యులు భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులకు ఎలా బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు సహకారం ఇచ్చారో, అదే రీతిలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు పలికి వారిని గెలిపించాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వంపని చేస్తుందని, గతంలో పదేళ్లు ఉన్న బీఆర్ఎస్ సర్కార్ హయంలో చేసిందేమి లేదని కుంగిన, కూలీ కాళేశ్వరం, దరిద్రమైన ధరణి మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి గౌస్‌పాషా, మాజీ డైరెక్టర్ కూచిపూడి జగన్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్స్ ఎండీ. రజాక్, పితాంబరం, రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాసరెడ్డి, బోదాసు కనకరాజు, వరుస నర్సింహారావు, పెట్టి వెంకన్న, చందు, రాము, అయాబ్ ఖాన్, అఫ్సర్‌ఖాన్, కృష్ణ, బాలపాసి, బాలిశెట్టి సుందర్‌రాజ్, పోస్టాపీస్ శ్రీను, గొల్ల శ్రీను, తాటి పవన్, కన్నబోయిన రామ్మూర్తి, చింతా సుజాత, బాదావత్ అనూష, పూనెం సంధ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య నిర్లక్ష్యంతోనే ప్రమాదం

» సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు

ఖమ్మం సంక్షేమ విభాగం, జూలై 1(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇటీవల కాలంలో కెమికల్ ఫ్యాక్టరీలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, యాజమాన్యం ని ర్లక్ష్యంతోనే సంగారెడ్డి జిల్లా పాశ మైలారం సీగాచి కెమికల్ ఫ్యాక్ట రీ ప్రమాదం జరిగి 45 మంది కార్మికులు కన్నుమూశారని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు విమర్శించారు. ఈ మేరకు ఖమ్మంలో మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. అధికారులు తరుచూ కెమికల్ ట్యాంకులను తనిఖీలు చేయకపోవడంతో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. యాజమాన్యాలు లాభాలపై దృష్టి పెట్టి కార్మికుల ప్రాణాలను పట్టించుకోవడం లేదన్నారు. బాధిత కుటుంబాలకు రూ.5 కోట్ల పరిహారం ఇవ్వాలని, మృతుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం, తీవ్రంగా గాయాలైన వారికి రూ.కోటి పరిహారం ఇవ్వాలన్నారు. కెమికల్ ఫ్యాక్టరీలకు అనుమతులను కఠినతరం చేయాలని కోరారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సత్తుపల్లిరూరల్, జూలై1 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని సదాశివునిపాలెంలో చోటుచేసుకుంది. సదాశివునిపాలెం గ్రామానికి చెందిన పరిమి లక్ష్మయ్య (51) సోమవారం రాత్రి సైకిల్‌పై గ్రామంలో వెళ్తుండగా, అదే సమయంలో గ్రామానికి చెందిన ఆరెంపుల రోహిత్ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై వస్తూ ప్రమాదవశాత్తూ ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో లక్ష్మయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ వరప్రసాద్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్య రేణుక, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

చికిత్స పొందుతూ మహిళ..

దుమ్ముగూడెం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): నందులచెలకకు చెందిన గుండి నాగమణి(30) చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందింది. కుటుంబ కలహాల నేపథ్యంలో గత నెల 22న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందింది. మృతురాలి భర్త గుండి భద్రయ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ పోటు గణేష్ మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో ఢీ.. తల్లి, కుమారుడికి గాయాలు

జూలూరుపాడు, జూలై 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాచినేనిపేటతండా గ్రామంలో మంగళవారం ద్విచక్ర వాహనాన్ని ట్రాలీ ఆటో ఢీకొట్టడంతో తల్లికొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూనవరం గ్రామానికి చెందిన గుడే రాజేష్, అతని కుటుంబ సభ్యులు ఖమ్మంలోని గట్టయ్య సెంటర్‌లో నివాసముంటున్నారు. కాగా డ్వాక్రా మహిళల సమావేశం ఉండటంతో తల్లి భారతిని తీసుకుని కుమారుడు రాజేష్ ద్విచక్ర వాహనంపై కూనవరం వెళుతున్నాడు. ఈ క్రమంలో జూలూరుపాడు మండలం మాచినేనిపేటతండా గ్రామంలో ట్రాలీ ఆటో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు సందర్శించి ప్రమాద వివరాలను నమోదు చేసుకున్నారు.

సైబర్ మోసం..

చింతకాని, జూలై 1(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన మొగిలి అశోక్ సైబర్ నేరగాళ్ల చేతిలో రూ 28 వేలు మోసపోయాడు. గత నెల 17న అశోక్ సెల్‌కు సైబర్ మోసగాళ్లు ఒక స్కానింగ్ లింక్ పంపారు. ఈ లింక్‌లో పెట్టుబడి పెడితే నగదు రెట్టింపు అవుతుందని నేరగాళ్లు మెసేజ్ చేశారు. దానిని ఓపెన్ చేసి స్కాన్ చేయగా బ్యాంకు ఖాతాలో ఉన్న నగదు మాయమయ్యాయి. దీంతో బాధితుడు పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు

అశ్వాపురం, జూలై 1(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన ఓవ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఆదివాసీ గ్రామానికి చెందిన యువతి తన పొలంలో ఉండగా, గతనెల 3న మొండికుంట గ్రామానికి చెందిన యాదగిరి చారి అనే వ్యక్తి పొలంలోకి ప్రవేశించి యువతిపట్ల అసభ్యంగా ప్రవర్తించాడనే ఫిర్యాదు మేరకు విచారణ జరిపి అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుప్రసాద్ తెలిపారు.

ఉల్లిగడ్డలలోడు లారీ పల్టీ : తప్పిన ప్రమాదం



కొణిజర్ల, జూలై1 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని శాంతినగర్ సమీపంలో మంగళవారం తెల్లవారుజాము న సమయంలో ఉల్లిగడ్డల లోడు లారీ పల్టీ కొట్టింది. మహారాష్ట్ర నుంచి రాజమండ్రికి ఉల్లిగడ్డల లోడుతో వెళ్తున్న లారీ శాంతినగర్ సమీపంలో అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఉల్లిగడ్డలు కిందపడిపోయాయి. డ్రైవర్, క్లీనర్ క్షేమంగా బయటపడ్డారు. ఉల్లిగడ్డలను మరో వాహనం ద్వారా తరలించారు.

పార్సిళ్లకు మా బాధ్యత లేదు!

» ఖమ్మంలో రెస్టారెంట్ల కల్తీకాటుకు గురవుతున్న బాధితులు
» రాష్ట్ర స్థాయి అధికారులకు చేరుతున్న ఫిర్యాదులు

ఖమ్మం సంక్షేమ విభాగం, జూలై 1(ఆంధ్రజ్యోతి): నగరాల్లో నివాసం ఉంటున్న ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు ప్రతి రోజు బిజీ జీవితంలో ఇంట్లో ఆహారం తయారు చేసేందుకు సమయం అనుకూలించకపోవడంతో దీంతో ఉదయం అల్పాహారం నుంచి సాయంత్రం డిన్నర్‌కు తరుచూ నగరంలోని రెస్టారెంట్లకు వెళ్తున్నారు. ఖమ్మం ద్వారా ఏపీకి రాకపోకలు చేసే వారు కూడా ఖమ్మం నగరంలో రెస్టారెంట్లలోకు వెళ్లి వారికి ఇష్టమైన ఫుడ్‌ను తీసుకుంటున్నారు. ఇక పుట్టిన రోజు, పెళ్లి రోజు, శుభ కార్యక్రమాలు, స్నేహితులతో కలిసి పార్టీలు చేసుకునే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. ఈ క్రమంలో హైదరాబాద్, వరంగల్ తర్వాత ఖమ్మం నగరంలో ఆహారపు అమ్మకాలు జోరందుకున్నాయి. అయితే ఖమ్మం నగరంలో ఏడాది కాలంగా రెస్టారెంట్ వ్యాపారం మూడు వెజ్ బోజనాలు , ఆరు నాన్ వెజ్ బిర్యానీలుగా జరుగుతుంది. ఆహారం పార్సిల్ వ్యాపారం జోరుగా పెరిగింది.

పార్సిల్ ఆహారంపై తిరకాసు

అయితే దేశంలో ఎక్కడా లేని విధంగా ఖమ్మం నగరంలోని కొంతమంది రెస్టారెంట్ నిర్వాహకులు పార్సిల్ ఆహారానికి మా బాధ్యత లేదంటున్నారు. తామే ఆహారం తయారు చేసినా కూడా తమ రెస్టారెంట్‌లో తింటేనే మా బాధ్యత, గేటు దాటితే మా బాధ్యత లేదం టూ గత కొన్ని నెలలుగా కొత్త లాజిక్‌తో మాట్లాడుతున్నారు. ఈ లాజిక్‌కు జిల్లా ఆహారపు నాణ్యతా ప్రమాణాల శాఖ అధికారులు గొంతు కలపటం పరిపాటిగా మా రింది. దీంతో బాధితులు రాష్ట్ర స్థాయిలోని ఆహారపు తనిఖీ అధికారులకు ఫిర్యాదులు చేసే వరకు వెళ్లింది.



ఓ రెస్టారెంట్‌లో తనిఖీలు చేస్తున్న గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్

కొన్ని సంఘటనలు ఇలా..

ఖమ్మం బైపాస్ రోడ్డులోని కేజీ బిర్యాని బోర్డును చూసిన సమీప ప్రాంత ఓ వ్యక్తి రెస్టారెంట్ కు వెళ్లి బిర్యాని కోరారు. పార్సిల్‌కు మాత్రమే కేజీ బిర్యాని ఇస్తామని చెప్పటంతో పార్సిల్ తీసుకొని ఇంటికి వెళ్లి తిన్న తర్వాత అతని శరీరంపై దద్దులు వచ్చి, మూతిపై వాపు వచ్చి అస్వస్థతకు గురైనారు. మీడియాలో కథనాలు వచ్చిన తర్వాత తనిఖీలు చేసిన అధికారులు నామమాత్రంగా శ్యాంపిల్స్ సేకరించి తర్వాత రెస్టారెంట్ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించారని విమర్శలు వెలువడ్డాయి.

ఈనెల 28న ఖమ్మం నగరానికి చెందిన ఓ కుటుంబం మమత రోడ్డులోని ఓ రెస్టారెంట్ నుంచి పార్సిల్‌ను తీసుకెళ్లి కుటుంబ సభ్యులతో తిన్నారు. తర్వాత కొద్ది సేపటికే ఆహారం తీసుకున్న కుటుంబ సభ్యులకు వాంతులు జరిగాయి. బాధితులు సదరు రెస్టారెంట్‌కు వెళ్లి ప్రశ్నించగా రెస్టారెంట్లో తింటేనే మా బాధ్యత అంటూ ఎదురు తిరిగారు. దీంతో బాధితులు తమ గోడును సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. విషయం తెలుసుకున్న ఆహార తనిఖీ రాష్ట్ర స్థాయిలోని అధికారులు, జిల్లా అధికారులను మందలించగా మంగళవారం వెళ్లి సదరు రెస్టారెంట్లో తనిఖీలు చేపట్టారు. తరుచూ నగరంలో ఏదో ఓ మూలన ఇటువంటి సంఘటనలు చేసుకుంటున్నాయి. గతంలో కంటే జిల్లా ఆహార తనిఖీశాఖ అధికారులకు ఇద్దరు ఇన్స్‌పెక్టర్లు అదనపు సిబ్బంది నియామకం జరిగినా కూడా రెగ్యూలర్‌గా రెస్టారెంట్లపై తనిఖీలు చేయక పోవటమే ఇటువంటి సంఘటనలకు కారణమని విమర్శలు వెలువడుతున్నాయి. ఈ విషయంపై జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా తమకు వచ్చిన ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పార్సిల్ ద్వారా ఆహారం తీసుకెళ్లిన తర్వాత ఆలస్యంగా తినటం వల్ల కూడా ఇటువంటి సంఘటనలు జరుగుతాయన్నారు. రెస్టారెంట్లపై తనిఖీలు ముమ్మరం చేస్తామన్నారు.

ఢిల్లీ పర్యటనకు ఖమ్మం మేయర్

ఖమ్మం కార్పొరేషన్, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజతో పాటుగా ఉప మేయర్ ఫాతిమాజోహారా రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఢిల్లీ వెళ్లనున్నారు. కేంద్ర ప్రభుత్వం పట్టణాల్లో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అమృత్ పథకంపై పాలకవర్గాల అభిప్రాయ సేకరణకు నూతన పార్లమెంట్ భవనంలో ఈనెల 3, 4 తేదీల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. వాటికి మేయర్, ఉప మేయర్‌లకు ఆహ్వానం పంపారు. దీంతో ఖమ్మం నగరంలో అమృత్ పథకంలో బాగంగా చేపట్టిన తాగునీటి పథకాలు, అండర్ డ్రైనేజీ వ్యవస్థ, నగరాల్లో భవనాల నిర్మాణాలు వంటి అంశాలతో మేయర్ వెళ్లారు. ఈ మేరకు కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య నివేదికలను మేయర్‌కు అందించారు. 5వ తేదిన మేయర్ తిరిగి ఖమ్మానికి రానున్నారు.

చుంచుపల్లిలో రేపు జాబ్‌మేళా

చుంచుపల్లి, జూలై1(ఆంధ్రజ్యోతి): భద్రాద్రి జిల్లాలో ఉన్న నిరుద్యోగ అభ్యర్థులకు గురువారం జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి కె.శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చుంచుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే ఈ జాబ్ మేళాను కొత్తగూడెం శ్రీరామ్ ఫైనాన్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 50 పోస్టులు మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్, కలెక్షన్ ఎగ్జిక్యూటీవ్(పురుషులు) భర్తీకి డిగ్రీ విద్యార్హత కలిగి ఉండి, 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులన్నారు. ఆసక్తి గల వారు సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు సకాలంలో హాజరు కావాలని కోరారు.

'అక్షర' చిట్స్ నుంచి డబ్బులు ఇప్పించండి

» హనుమకొండలో బాధితుల ఆందోళన

హనుమకొండ టౌన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ బాలసముద్రంలోని అక్షర చిట్‌ఫండ్స్ యాజమాన్యం నుంచి డబ్బులు ఇప్పిస్తామని పోలీసులు మాట ఇచ్చి పట్టించుకోవడం లేదని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మం గళవారం నక్కలగుట్టలోని ఆ చిట్‌ఫండ్ కార్యాలయం ఎదుట బాధితులు ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న సుబేదారి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. గతంలో ఆందోళన చేసిన సమయంలో పోలీసులు చిట్ ఫండ్ యజమాని నుంచి డబ్బులు ఇప్పిస్తామని మాట ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం డబ్బులు ఎందుకు ఇప్పించడం లేదని ఖమ్మానికి చెందిన పీవీ రామకృష్ణ, హైదరాబాద్‌కు చెందిన పెండ్యాల ప్రవీణ్‌కుమార్, ఎస్.వెంకటేశ్వర్లు నిలదీశారు. 2021నుంచి బాధితులకు చిట్‌ఫండ్ యాజమాన్యం డబ్బులు ఇవ్వడం లేదని, పలుమార్లు కార్యాలయాల చుట్టు తిరిగినా న్యాయం జరగడం లేదని తెలిపారు. గతేడాది నవంబరులో అప్పటి ఏసీపీ దేవేందర్‌రెడ్డి యాజమాన్యం నుంచి డబ్బులు ఇప్పిస్తామని, నెల రోజులు సమయం ఇవ్వాలని కోరినట్టు తెలిపారు పోలీసులు చిట్‌ఫండ్ యజమానికి వంతపడుతున్నారనే అనుమానం కలుగుతోందని బాధితులు ఆరోపించారు. కొందరు బాధితులు కార్యాలయ పెట్టర్లను ధ్వంసం చేసే ప్రయత్నం చేయగా సీఐ ఎం.రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, బాధితులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. మూడు గంటల పాటు ఆందోళన చేసిన అనంతరం బాధితులు ఏసీపీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఫిర్యాదు చేశారు.



అక్షర చిట్ ఫండ్ ఎదుట ఆందోళన చేస్తున్న బాధితులు

దాచాపురంలో ద్విచక్రవాహనం చోరీ

వైరా, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దాచాపురం గ్రామంలో సోమవారం రాత్రి ఓ ద్విచక్రవాహనం చోరీకి గురైంది. ఈ మేరకు బాధితుడు అయిలూరి రామకృష్ణారెడ్డి మంగళవారం వైరా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ గ్రామానికి పొరుగునే ఉన్న ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలంలోని నెమలిలో సోమవారం రాత్రి ఒక శుభకార్యక్రమంలో ఫొటోలు తీసి ఇంటి తన ద్విచక్రవాహనాన్ని గేదెల షెడ్‌లో పార్కింగ్ చేశాడు. మంగళవారం తెల్లవారుజామున చూసేటప్పటికీ ద్విచక్రవాహనం కన్పించలేదు. గుర్తుతెలియని దుండగులు ద్విచక్ర వాహనాన్ని అపహరించుకుపోవడంతో రామకృష్ణారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



మున్నేరు వరదపై తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

ఖమ్మంఖానాపురంహవేలి, జూలై1 (ఆంధ్రజ్యోతి): మున్నేరు వరద పెరుగుతుందని, అందుకే మున్నేరు వద్ద ట్రాఫిక్ మళ్లించారని సోషల్ మీడియా వేదికగా కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని కాల్వొడ్డు నుంచి నాయుడుపేట, మున్నేరు వంతెన వద్ద వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేదని తెలిపారు. నాయుడు పేట నుంచి మున్నేరు వరకు గల డ్రెయినే కాలువ పూడిక పనుల నేపథ్యంలో మంగళవారం రాత్రి 7గంటల నుంచి 8:30గంటల వరకు ట్రాఫిక్ మళ్లించామని చెప్పారు. తిరిగి రాత్రి 8:30 గంటలకు ట్రాఫిక్ పునరుద్ధరణ చేశామని వివరించారు.

రూరల్ గ్రంథాలయం.. నగరంలో !

- 25ఏళ్లుగా అక్కడే నిర్వహణ
- మార్పును డ్డుకుంటున్న ఓ అధికారి
- మంత్రులు చెప్పినా పట్టించుకోని వైనం

ఖమ్మంరూరల్, జూలై1(ఆంధ్రజ్యోతి): రూరల్ మండలంలో నిర్వహించాల్సిన గ్రంథాలయం 25ఏళ్లుగా ఖమ్మంలోని రోటరీనగర్‌లో నడుస్తోంది. దీన్ని రూరల్ మండలానికి మార్చాలని నాటినుంచి స్థానిక నాయకులు పోరాడుతూనే ఉన్నారు. నేటికీ ఇదిసాధ్యం కాలేదు. మంత్రులు చెప్పినా సదరు అధికారి పట్టించుకోవటం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1985లో అన్నిమండలాలతో పాటు రూరల్ మండలానికి గ్రంథాలయాన్ని మంజురు చేశారు. నాడు మండలానికి చెందిన ప్రభుత్వ కార్యాలయాలు ఖమ్మంలోని కాల్వొడ్డులో ఉండటంతో కాల్వొడ్డులో దీన్ని ఏర్పాటు చేశారు. తరువాత ప్రభుత్వ కార్యాలయాలు అన్ని మండలానికి మారాయి.. కానీ గ్రంథాలయం మాత్రం మారలేదు. రూరల్ మండలంలో ఓ భవనాన్ని నిర్మించి గ్రంథాలయాన్ని అందులోకి మార్చాలని ప్రయత్నాలు జరుగుతుండగా ఓ గ్రంథాలయ అధికారి పలుకుబడిని ఉపయోగించి అడ్డుకున్నాడు. కాల్వడ్డు నుంచి ఏకంగా మండలానికి 10కిలోమీటర్ల దూరంలోని రోటరీ నగర్‌లోని పార్క్‌లోని ఓ గదిలోకి మార్చాడు.



రోటరీనగర్‌లో నిర్వహిస్తున్న రూరల్ గ్రంథాలయం

చక్రం తిప్పుతున్న ఓ అధికారి

ఖమ్మం రూరల్ మండలానికి చెందిన గ్రంథాలయాన్ని మండలానికి రాకుండా అందులో పనిచేస్తున్న ఓ ముఖ్య అధికారి అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ఈ 25 ఏళ్లలో సదరు అధికారి ఏనాడు సక్రమంగా విధులకు హాజరు కాలేదన్న ఆరోపణలు లేకపోలేదు. విధులకు రాకుండా కార్యాలయంలో ఓప్రైవేటు వ్యక్తిని పెట్టుకుని అతడి ద్వారా కార్యాలయ నిర్వాహణ జరుగుతోందని తెలుస్తోంది.

మంత్రుల మాటలు బేఖాతరు

రూరల్‌కు చెందిన గ్రంథాలయం రూరల్‌కు తీసుకురావాలని 'ఆంధ్రజ్యోతి' పత్రికలో ఈ 25 ఏళ్ల కాలంలో అనేక కథనాలు ప్రచురించారు. అయితే ఈ కథనాలపై 2017లో అప్పటి రోడ్లు,భవనాలశాఖ మంత్రిగా పనిచేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. రూరల్ మండలం గ్రంథాలయాన్ని రూరల్ మండలానికి మార్చాలని నాటి జిల్లా అధికారులను ఆదేశించారు. నేటికీ మార్పలేదు. ఆ అధికారికి మంత్రులైనా, కలెక్టర్‌లు చెప్పినా ఐ డోంట్ కేర్ అనే రీతిలో వ్యవహరిస్తుంటాడని కొందరు గుసగుసలాడుకున్నారు.

నిరాధార ఆరోపణలు: గ్రేడ్‌త్రీ లైబ్రేరియన్ రాజు

రూరల్‌కు చెందిన గ్రంథాలయాన్ని రూరల్‌కు మార్చకపోవడం వెనుక నాకు ఎలాంటి సంబంధం లేదు. మా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మాత్రమే అమలు చేస్తాను.గతంలో రూరల్‌కు మార్చాలని చెప్పారు. ఎలాంటి ఆదేశాలు రాలేదు. నాపై వస్తున్న ఆరోపణలు నిరాధారమైనవి.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి హోమం

ఖమ్మంఖానాపురంహవేలి,జూలై 1(ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా మంగళవారం జిల్లాలోని పలు సాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని శ్రీకృష్ణ సాయిఆశ్రమంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హోమం నిర్వహించామని ఆలయ చైర్మన్ లగడపాటి. రామారావు తెలిపారు. నగరంలోని గాంధీచౌక్ వరప్రదాత షిర్డి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం బాబాకు ఆవు పెరుగుతో అభిషేకం, విశిష్ట పూజలు, సాయంత్రం నాగవల్లి అర్చన (తమలపాకులతో) నిర్వహించారు. సాయిదీక్షాపరులకు, భక్తులకు అన్న ప్రసాదం అందించారు.

ప్రజా సమస్యలను ఎండగడతాం

సీపీఐ రూరల్ మండల కార్యదర్శి సుధాకర్

ఖమ్మంరూరల్, జూలై 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూనే ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ఎండగతామని సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ అన్నారు. ఏదులాపురం మునిసిపాలిటి పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్డులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మండల మహాసభలో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. కాంగ్రెస్‌తో మైత్రి మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, కాళంగి మోహన్‌రావు, బానోతు రాంమూర్తి, దండి రంగారావు, వెంపటి సురేందర్, రాము, గోపి పాల్గొన్నారు.

రేగులతండాలో డ్రెయినేజీ నిర్మించాలి

ఖమ్మంరూరల్, జూలై1(ఆంధ్రజ్యోతి): మండలంలోని కాచిరాజుగూడెం పంచాయతీ పరిధిలోని రేగులతండా గ్రామంలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయని, డ్రెయినేజీ నిర్మించాలని సీపీఎం మండల నాయకులు పొన్నం వెంకటరమణ అన్నారు. రెండురోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్లన్నీ బురదగా మారి దుర్వాసన వస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు సీపీఎం బృందం ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించారు. డ్రెయినేజీ నిర్మాణానికి సంతకాలు సేకరించి గ్రామపంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు పొన్నం భాస్కరరావు, బాణోత్ భద్రు, పొన్నం మురళి, చాంద్ పాషా, మేడబోయిన రామనాథం, ధరావత్ హుస్సేన్, గుగులోత్ శ్రీను, శంకర్, భాస్కర్ పాల్గొన్నారు.

అనంతరాములుకు ఫైనాన్స్ మినిస్ట్రీ అభినందన



ఖమ్మంచర్చికాంపౌండ్, జూలై1 (ఆంధ్రజ్యోతి): క్రమం తప్పకుండా జీఎస్టీని చెల్లించినందుకు ఫైనాన్స్ మినిస్ట్రీ నుంచి అభినందనలు తెలిపినట్టు ఖమ్మం నగరంలోని సాయిరాం ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ యజమాని కాశబోయిన అనంతరాములు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ ఇన్‌డైరెక్ట్ ట్యాక్స్ అండ్ కస్టమ్స్ చైర్మన్ సంజయ్‌కుమార్ అగర్వాల్ అభినందనలు తెలుపుతూ సర్టిఫికెట్ మంజూరు చేసినట్టు ఆ ప్రకటనలో తెలిపారు. ఏజెన్సీకి సంబంధించి 2024-25కు సంబంధించిన ట్యాక్స్‌లు చెల్లించినందుకుగాను సర్టిఫికెట్ ఇచ్చినట్టు ఆయన తెలిపారు.

బ్లడ్‌బ్యాంకుల్లో కొనసాగుతున్న తనిఖీలు

ఖమ్మంకలెక్టరేట్, జూలై1(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలో రెండోరోజు కూడా బ్లడ్ బ్యాంకుల్లో తనిఖీలు నిర్వహించారు. మంగళవారం డాక్టర్స్ వాలంటరీ బ్లడ్ సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి.కళావతిబాయి, మహబూబాబాద్ జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉమారాణి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. డ్రగ్‌కంట్రోల్ అధికారి జారీ చేసిన లైసెన్స్ ఉందా? లైసెన్స్ అందరుకి కనిపించే విధంగా పెట్టారా? లేదా అనేవిషయాలను వారు పరిశీలించారు. రికార్డులు కనీసం 5 సంవత్సరాల పాటు భద్రపరచాలని డీఎంహెచ్‌వో కళావీబాయి సూచించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ డెమో జి.సాంబశివరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ తదితరులున్నారు.

రాజ్యాధికారంతోనే సమస్యల పరిష్కారం



ఎల్‌హెచ్‌పీఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంచర్చికాంపౌండ్, జులై1(ఆంధ్రజ్యోతి): రాజ్యాధికారంతోనే లంబాడాల సమస్యలు పరిష్కారమవుతాయని ఆ దిశగా లంబాడాలు సంఘటితంగా కదలాలని లంబాడా హక్కుల పోరాట సమితి నంగారాభేరి(ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రునాయక్, వీరనారీమణుల ఆశయసాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రాబాయి అన్నారు. ఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భవించి 28 ఏళ్లయిన సందర్భంగా ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్దగల పూలేచౌక్‌లో పూలేదంపతుల చిత్రపటాలకు పూలమాలలువేసి ఎల్‌హెచ్‌పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాంబాబునాయక్, బానోతు తారాదేవి, రిటైర్డు సీఐ పుల్లారు నాగయ్య, ధరావత్ వీరన్న, భూక్యా జ్యోతి బాయి, బానోతు త్రివేణి, స్పందన, కవిత, శ్రీదేవి పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నాయకులు



హైదరాబాద్ తరలిన బీజేపీ జిల్లా నాయకులు

ఖమ్మంమార్కెట్, జూలై1(ఆంధ్రజ్యోతి):రాష్ట్రబీజేపీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఎన్.రామచందర్‌రావును మంగళవారం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా నాయకులు కలిశారు. హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన పొంగులేటి సుధాకర్‌రెడ్డిని సైతం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. వారి నాయకత్వంలో రాష్ట్రంలో బీజేపీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. రానున్న ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు.

గుండెపోటుతో 'జలకన్య' కన్నుమూత

50రోజులు పాటు ఖమ్మం ఎగ్జిబిషన్‌లో సందడి



ఎగ్జిబిషన్‌లో జలకన్య, కటుంబ సభ్యులతో..(ఫైల్)

ఖమ్మంకార్పొరేషన్, జూలై1(ఆంధ్రజ్యోతి): నగరంలో వేసవిలో 50 రోజుల పాటుగా ఎగ్జిబిషన్‌లో జలవిన్యాసాలతో కనులవిందు చేసిన జలకన్య గుండెపోటుతో కన్నుమూశారు. ఖమ్మం నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మైదానంలో ఇటీవల వరకు ఈ ప్రదర్శనలు జరిగాయి. వారంరోజుల క్రితం ముగిశాయి. నాలుగురోజు క్రితం ఆమె స్వదేశమైన బెల్గాంకు వెళ్లారు. అక్కడ గుండెపోటుతో కన్నుమూశారు. ఖమ్మం నుంచి అక్కడకు వెళ్లిన తర్వాత కుటుంబ సభ్యులతో ఇక్కడి అనుబంధాన్ని స్థానికులతో పంచుకున్నారు. జలకన్య మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రదర్శన నిర్వాహకులు సంతాపం తెలిపారు.

నూరుశాతం అక్షరాస్యతపై దృష్టి

రమణగుట్టలో ప్రజలకు అవగాహన కల్పించిన మేయర్



స్థానికులతో మాట్లాడుతున్న మేయర్ నీరజ

ఖమ్మంకార్పొరేషన్,జూలై1 (ఆంధ్రజ్యోతి): నూరుశాతం అక్షరాస్యత నగరంగా ఖమ్మం నగరం మారబోతుంది. వయోజన విద్యా లెక్కల మేరకు ఖమ్మం నగరంలో 22,250 మంది జాబితాలో ఉన్నారు. అయితే ఈ లెక్కలు చాలా ఎక్కువగా ఉండటంతో కలెక్టర్ అనుదీప్ నగరంలో మరోసారి సర్వే చేపట్టాలని వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్ అనిల్, మెప్మా టీఎంసీ గుడిపూడి సుజాత, అర్బన్ ఎంఈవోలకు ఆదేశాలిచ్చారు. దీంతో ఖమ్మం నగరంలోని 60డివిజన్లలో సర్వేను ప్రారంభించారు.నగరంలో దన్నాయిగూడెం, రమణగుట్ట ప్రాంతాల్లో ఎక్కువ మంది నిరక్షరాస్యులు ఉండటంతో జిల్లా బృందాలు అక్కడ నుంచి సర్వే ప్రారంభించాయి. చదవటం రాని వారికి అక్షరాలు నేర్పించటంతో పాటుగా గతంలో పదో తరగతి లోపుగా చదివి తర్వాత కనీస విద్యార్హత లేని వారిని గుర్తించి వారికి ఓపెన్ స్కూల్ విదానంలో పదోతరగతి, ఇంటర్ పరీక్షలు రాసేలా అవకాశం కల్పించేందుకు కార్యచరణ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మేయర్ పునుకొల్లు నీరజ స్థానికులతో మాట్లాడారు. కనీస విద్యాభ్యాసం లేని వారు, చదువురాని వారు నేరుగా వచ్చి వారి పేర్లు నమోదు చేసుకోవాలని, సర్వే బృందాలకు పేర్లు ఇవ్వాలని సూచించారు.

సాధారణ కాన్పులకు ప్రాధాన్యమివ్వాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి
- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మంచుకొండలో పీహెచ్‌సీ, పాఠశాలలో తనిఖీలు

రఘునాథపాలెం,జూలై1(ఆంధ్రజ్యోతి): సాధారణ ప్రసవాలకు అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. మంగళవారం మంచుకొండలో ప్రభుత్వ పాఠశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల విద్యాపరనా శక్తిగా పరిశీలించారు. తర్వాత విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. రోజూ భోజనాలు ఎలా పెడుతున్నారని వారితో మాట్లాడి తెలుసుకున్నారు. పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డీఈవోను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీలు చేశారు. రోగుల నమోదు, అందుతున్న వైద్యసేవలు, ఔషధాలు అందుబాటు పరిశీలించారు. హాస్పటల్‌కు వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. వైద్యసేవలు ఎలా అందుతున్నాయని ప్రశ్నించారు. సాధారణ ప్రసవాలకు అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని ఆదేశించారు. మాతా శిశు సేవలకు ఎటువంటి ఇబ్బంది రావొద్దని సూచించారు. పిల్లలు, గర్భిణులకు నూరుశాతం టీకాల కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వ వైద్యసేవలకు ఎటువంటి ఆటంకం కలగొద్దని ఆదేశించారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ అనుదీప్

పారా లీగల్ వలంటీర్లకు శిక్షణ



మాట్లాడుతున్న న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి చంద్రశేఖరరావు

ఖమ్మంలీగల్,జూలై1(ఆంధ్రజ్యోతి): పారాలీగల్ వలంటీర్లలకు మంగళవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. న్యాయసేవాధికార సంస్థ న్యూఢిల్లీ వారు ప్రత్యేకంగా నూతనంగా ప్రవేశపెట్టిన పథకాలపై న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.చంద్రశేఖరరావు అవగాహన కల్పించారు. పథకాలు ప్రజలకు చేరువ అయేలా కృషిచేయాలని వలంటీర్లకు సూచించారు. పిల్లలు బడిలో ఉండాలని, పనిలో కాదన్నారు. మానసిక వికలాంగులు కూడా సమాజంలో భాగమే అని వారికి అన్ని చట్టాలు వర్తిస్తాయని వివరించారు.ఏ వ్యక్తి అయినా వివక్షకు గురి అయితే న్యాయసేవాధికారసంస్థ దృష్టికి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయసేవాధికారసంస్థ న్యాయవాదులు వివిధ విషయాలపై శిక్షణ ఇచ్చారు. చాలామంది పిల్లలు టీవీలు, సెల్‌ఫోన్ల వల్ల చెడిపోతున్నారని, అందరిలో అవగాహన పెంపొందిచే విధంగా కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవికి శ్రీనివాస రావుగుప్తా, ఆల్వాల్ యుగేందర్, గద్దల దిలీప్‌కుమార్, పద్మప్రసూన శ్రీనాథ్, నామవరపు శ్రీనివాస్‌శర్మ పాల్గొని ప్రసంగించారు.

మెడికల్ కళాశాలలో డాక్టర్ల దినోత్సవం

ఖమ్మంకలెక్టరేట్, జూలై1(ఆంధ్రజ్యోతి): జిల్లా మెడికల్ కళాశాలలో మంగళవారం డాక్టర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎల్ కిరణ్‌కుమార్, ఆర్ఎంవోలు రాంబాబు, డిప్యూటీ సూపరింటెండెంట్ బి.కిరణ్‌కుమార్ తదితరులు డాక్టర్ల పితామహుడు బీసీరాయ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అత్యవసర సమయాల్లో వైద్యులు చేసే సేవలు అమోఘమని తెలిపారు. వైద్యులు స్ఫూర్తితో అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. కరోనాలాంటి క్లిష్టపరిస్థితుల్లోనూ వైద్యులు విశేష కృషిచేసి ఎందరో ప్రాణాలను నిలబెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హనుమాన్, సురేందర్, తులసి, ఏడీ సంతోష్, టీఎన్జీవో నాయకులు నందగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేయర్ స్థానమే లక్ష్యంగా ముందుకు సాగాలి

గుండాల కృష్ణ

ఖమ్మంచర్చికాంపౌండ్, జూలై1(ఆంధ్రజ్యోతి): రానున్న ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానమే లక్ష్యంగా మున్నూరు కాపులు మిగతా కులాలను కలుపుకొని ముందుకు సాగాలని మున్నూరు కాపు సంక్షేమసంఘం సీనియర్ నాయకుడు గుండాల కృష్ణ పిలుపునిచ్చారు. సంఘం 33వ డివిజన్ ఆత్మీయ సమావేశం మంగళవారం స్థానికంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరు కాపులు మిగతా బీసీ కులాలను కలుపుకొని ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మర్తా నరసింహారావు, అల్లం వీరభద్రం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గీత వెంకన్న కొత్తా సీతరాములు, తాళ్ళూరి హనుమంతరావు, తోట వీరభద్రం, కస్తూరి లక్ష్మీనారాయణ, జంగిలి రమణ, గుండెపునేని కమలాకర్, అల్లం శ్రీను, యర్రా అప్పారావు, మాటేటి రవి పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గుంతలు



నగరంలో రెండురోజులుగా కురుస్తున్న వర్షాలతో రోడ్లపై భారీ గుంటలు ఏర్పడి ప్రయాణికులు తీవ్రఇబ్బందులు కలుగుతున్నాయి. రాత్రివేళ ప్రయాణానికి వాహనదారులు భయపడుతున్నారు. ఏ గుంతలో పడి ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ప్రకాషనగర్ పోలీసుకమిషనరేట్ ఎదురుగా, కొత్తబస్టాండ్ పక్కన కూడా రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి.

ఫొటోలు: ఆంధ్రజ్యోతి, స్టాఫ్‌ఫొటోగ్రాఫర్ ఖమ్మం



నోట్‌పుస్తకాల పంపిణీ

తిరుమలాయపాలెం, జూలై1(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ వసతిగృహంలో చదివే విద్యార్థినులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని తిరుమలాయపాలెం ఎస్టీ బాలికల వసతిగృహ సంక్షేమాధికారి పూలన్‌దేవి పేర్కొన్నారు. మంగళవారం విద్యార్థినులకు నోటుపుస్తకాలు, స్టడీమెటీరియల్, దుస్తులు అందించారు. విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలన్నారు. మంచిగా చదివితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు.

ఆశాలకు కనీస వేతనాలు ఇవ్వాలి



తిరుమలాయపాలెం, జూలై1(ఆంధ్రజ్యోతి): ఆశావర్కర్లకు కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లానాయకులు వశపొంగు వీరన్న అన్నారు. మంగళవారం మండలంలోని సుబ్లేడులో వైద్యాధికారి వసుంధరకు ఆశాలు సమ్మెనోటీసు అందించారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకగా నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేపడుతున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆశావర్కర్లు నాగేంద్ర, కె.లత, నాగలక్ష్మి, సత్యావతి, సరిత పాల్గొన్నారు.

నిఖార్సైన కార్యకర్త అబ్బాస్

ఖమ్మంమార్కెట్, జూలై1(ఆంధ్రజ్యోతి): ఎన్ని కష్టాలు వచ్చినా, అధికారంలో ఉన్నాలేక పోయినా పార్టీ జెండాను వదలకుండా పని చేసిన నిఖార్సైన కార్యకర్తగా అబ్బాస్ గుర్తింపు తెచ్చుకున్నాడని అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. మంగళవారం నగరంలోని టీఎన్‌జీవోస్ ఫంక్షన్‌హాలులో టూటౌన్ మైనారిటీ సంఘం అధ్యక్షుడు అబ్బాస్ సంస్మరణ సభలో మాట్లాడారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, కార్పొరేటర్‌లు శ్రీవిద్య, వలరాజు, జ్యోతిరెడ్డి, పల్లా రోజ్‌లీనా, నాయకులు బీరెడ్డి నాగచంద్రారెడ్డి, బచ్చు విజయ్‌కుమార్, పాల్వంచ క్రిష్ణ, మచ్చా నరేందర్, ఖమర్, తాజుద్దీన్, మెంతుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాలు ఢీ

ముగ్గురికి గాయాలు

ఖమ్మంఖానాపురంహవేలి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఖమ్మం బోనకల్ రోడ్డు శ్రీరాంనగర్‌లో మంగళవారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ముగ్గురు గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం .. ధంసలాపురం వైపు వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి వేగంగా వచ్చిన మరో ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ముందు ద్విచక్ర వాహనం నడుపుతున్న శ్రీరాంహిల్స్ కాలనీకి చెందిన పోట్ల.వెంకట్రామయ్య తీవ్రంగా గాయపడ్డాడు. వెనుక ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. కాగా గాయపడ్డ వెంకట్రామయ్యను 108లోఆసుపత్రికి తరలించారు.

నకిలీ ఎరువులు, అమ్మొద్దు



మాట్లాడుతున్న సరిత

తిరుమలాయపాలెం, జూలై1(ఆంధ్రజ్యోతి): నకిలీఎరువులు, విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని ఏడీఏ బి.సరిత అన్నారు.మంగళవారం హస్నాబాదు రైతువేదికలో ఎరువుల, పురుగుమందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఎవరైనా నకిలీ, విత్తనాలు, పురుగుమందులు అమ్మరాదని, అమ్మితే వారిపైకేసు నమోదు చేస్తామన్నారురైతులకు తప్పకుండా రశీదులు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో ఏవోసీ తారాంరెడ్డి, ఏఈవోలు బాలకృష్ణ, నవనీత పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు శాశ్వత చట్టం తేవాలి

కొణిజర్ల, జూలై1(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కార్మికులకు శాశ్వత రక్షణ సమగ్ర వ్యవసాయకార్మిక చట్టం తేవాలని వ్యవసాయకార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని తుమ్మలపల్లిలో మండల వ్యవసాయకార్మిక సంఘం మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు.

వ్యవసాయ కార్మికులకు శాశ్వత చట్టం తేవాలి

కొణిజర్ల, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ కార్మికులకు శాశ్వత చట్టం తేవాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో పిట్టల రాంబాబు, బొడ్డుపల్లి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మండల వ్యవసాయకార్మికసంఘం మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూమికోసం భుక్తి కోసం అనేక పోరాటాలు ద్వారా సాధించుకున్న భూములు తప్ప ప్రభుత్వాలు వ్యవసాయకార్మికులకు ఎటువంటి భూ పంపిణీ చేయలేదని అన్నారు. జులై 4వ తేదీన జరిగే వ్యవసాయకార్మికసంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కాలువల్లో ఏపుగా మొక్కలు.. నీరుపారేదెట్లా?

» సీజన్ ప్రారంభమైనా మరమ్మతులకు నోచుకోని కాలువలు



సిద్దారం ఎన్టీఆర్ కాలువలో పిచ్చిమొక్కలు



అధ్వానంగా తుంబూరు కాలువ

సత్తుపల్లిరూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ సీజన్ ప్రారంభమవ్వగా రైతులు సాగు పనుల్లో బిజీబిజీగా కనిపిస్తున్నారు. వర్షాలు సైతం ఈ మధ్యకాలంలో కురవడంతో చెరువులకు వాగుల నుంచి నీరు చేరుతుండగా ఇప్పటికే వరినారలు వేసిన రైతులు కూలీల చేత వరినాట్లు వేయిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని ప్రధాన కాలువలతోపాటు పంట కాలువలలో చెత్త పేరుకుపోవడం, పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారాయని రైతులు వాపోతున్నారు. కాలువల ద్వారా నీరు వస్తున్నప్పటికీ చివరి ఆయకట్టుకు అందడం లేదని రైతులు దిగాలు చెందుతున్నారు. కొన్నేళ్ల నుంచి ఇదే పరిస్థితి ఉందని, జమ్ముగడ్డి, ఇతర మొక్కలు, కంపచెట్లు ఏపుగా ఎదిగి నీరు ముందుకు పారకుండా అడ్డుగా ఉన్నాయి. అదేవిధంగా ప్రధాన కాలువల్లో ఇసుక తవ్వకాలు అక్రమంగా జరగడంతో పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ప్రమాదకరంగా మారాయని రైతులు చెబుతున్నారు. అదేవిధంగా కట్ట పటిష్టత కోసం గట్టు వెంబడి నాటిన మొక్కలు సైతం ఎక్కడా కానరాకపోవడంతో భవిష్యత్‌లో కాలువల పరిస్థితి ఏమిటనే ప్రశ్నను రైతులు లేవనెత్తుతున్నారు. ఏ కాలువల్లో చూసిన ఏపుగా పెరిగిన మొక్కలే దర్శనమిస్తుండగా వ్యవసాయ సీజన్ ప్రారంభం నాటికే మరమ్మత్తులు చేయాల్సిన సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని, ఇలా నిర్వహణ లోపంతో పంటలకు సమృద్ధిగా నీరు చేరే పరిస్థితి కనిపించేలా లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మతోన్మాదం దేశానికే ప్రమాదం

ముదిగొండ, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మతోన్మాదం భారతదేశానికి పెనుప్రమాదమని సీపీఎం సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి పేర్కొన్నారు. మంగళవారం ముదిగొండ మచ్చా వీరయ్యభవన్‌లో జరిగిన సీపీఎం శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆర్ఎస్ఎస్ కమ్యూనిస్టులు, క్రైస్తవులు, దళితులను ప్రధానంగా ఎంచుకుని దాడులు చేస్తోందని ఆరోపించారు. గాంధీని చంపిన గాడ్సేను జాతిపితగా ప్రకటించే యోచనలో మోదీ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించే మేధావులపై అర్బన్ నక్సలైట్లు అంటూ ప్రమాదకర నల్లచట్టాలను ప్రయోగించి నిర్బంధిస్తున్నారని విమర్శించారు. మతోన్మాదాన్ని ప్రోత్సహించే ఏమతమైనా దేశానికి పెనుప్రమాదమని పేర్కొన్నారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, మాజీ వైస్ఎంపీపీ మంకెన దామోదర్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



బీసీ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

సత్తుపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర (2025) క్యాలెండర్‌ను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆమె చేతులమీదుగా ఆవిష్కరించి బీసీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు దుస్సా వెంకటేశ్వర్లు, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు మరీదు ప్రసాద్, సంఘ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తిన్నవలి రంగారావు, జిల్లా కార్యదర్శి గుడిద రామకృష్ణ, గోవర్ధన్ మోతే సుధాకర్, తేజలతో పాటు వివిధ హోదాల్లోని సంఘ నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): పాత పెన్షన్ పథకం 2004ఆగస్టు 31వరకు నియమించబడి అర్హత కలిగిన ఉద్యోగులకు పాత పెన్షన్ పథకం అమలును పరిగణలోకి తీసుకోవాలని టీజీపీఈజేఏసీ నాయకులు కోరారు. మంగళవారం సత్తుపల్లిలో ఎమ్మెల్యే డా.మట్టా రాగమయిని టీజీపీఈజేఏసీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఇదే విషయాన్ని రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని ఎమ్మెల్యేను టీజీపీఈజేఏసీ నాయకులు కోరారు.

అధికారుల నిర్లక్ష్యం.. రోడ్డు బురదమయం



బురదగా ఆర్అండ్‌బీ రోడ్డు

వైరా, జూలై 1 (ఆంధ్రజ్యోతి): గ్రీన్‌ఫీల్డ్ హైవే అధికారుల నిర్లక్ష్యంతో వైరా-నెమలి రూట్లో ఆర్అండ్‌బీ రోడ్డు గుంతలతో బురదగా తయారైంది. ముఖ్యంగా పినపాక క్రాస్‌రోడ్డు-సిరిపురం గ్రామాల మధ్య కిలోమీటర్ దూరం రోడ్డు గుంతలమయంగా తయారైంది. గత ఏప్రిల్ నుంచి అండర్‌పాస్ వంతెన కింద రోడ్డు మురికికూపంగా తయారైంది. దీనిలోనుంచే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వాహనచోదకులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రోడ్డు అంతా బురదగా తయారైంది. రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానం చేసే కీలకమైన ఈ రోడ్డులో గ్రీన్‌ఫీల్డ్ హైవే అధికారులు అడుగడుగునా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. అయినప్పటికీ స్థానిక ఆర్అండ్‌బీ అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని వాహనచోదకులు విమర్శిస్తున్నారు. అండర్‌పాస్ వంతెన నుంచి క్రాస్‌రోడ్డు వరకు రోడ్డు మొత్తం గ్రీన్‌ఫీల్డ్ హైవే టిప్పర్ల వల్ల కుంగిపోయి గుంతలమయంగా తయారైంది. ఈ గుంతలకు మరమ్మతులు చేసేవారే కరువయ్యారు. ఇప్పటికైనా గ్రీన్‌ఫీల్డ్ హైవే, ఆర్అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి గుంతలకు మరమ్మతులు, అండర్‌పాస్ హైలెవల్ వంతెన కింద బురదను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ఈ రూటు ప్రజలు కోరుతున్నారు

పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

బోనకల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జానకీపురం ఉన్నత పాఠశాలను మంగళవారం అదనపు కలెక్టర్ శ్రీజ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించారు. మెను ప్రకారం విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్రీడా సామాగ్రి గదిని సందర్శించి మెటీరియల్ చూపించమని అడిగారు. గదిలోని బీరువా తాళం పీడీ దగ్గర ఉందని, ఆమె సెలవులో ఉందని చెప్పారు. పాఠశాలలో తాళం ఉండాలి కాని, ఆమె దగ్గర ఉండడం ఏమిటని ప్రశ్నించారు. దీనికి హెచ్ఎం శ్రీనివాసరావు పొంతన లేని సమాధానాలు చెప్పగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డీఈవోను ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల వద్దకు వచ్చి పాఠశాల నిర్వహణతో పాటు మధ్యాహ్న భోజనం, క్రీడలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీల గురించి వివరాలను అడిగారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదువులను కొనసాగించాలన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట ఎంఈవో దామాల పుల్లయ్య ఉన్నారు.



విద్యార్థులకు సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న అటవీశాఖ సిబ్బంది

ఏన్కూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య జయంతి సందర్భంగా తిమ్మరావుపేట ఓం ఆదిత్య గాయత్రి పాఠశాల ఆవరణలో మంగళవారం మొక్కలు నాటారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ డి.చక్రవర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. చిన్ననాటి నుంచే విద్యార్థులకు మొక్కల పెంపు ఆవశ్యకతను వివరించి, జన్మదినం సందర్భంగా మొక్కలు నాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి రమేష్, మాజీ ఎంపీటీసీ లచ్చిరాంనాయక్, ఫారెస్ట బీట్ అధికారులు అఫ్జల్, చందర్, కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికులకు రెయిన్‌కోట్ల పంపిణీ



రెయిన్‌కోట్లు, ఆప్రాన్‌లు ధరించిన సిబ్బందితో కమిషనర్

వైరా, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీలోని వంద మంది కార్మికులకు మంగళవారం రెయిన్‌కోట్స్, ఆప్రాన్‌లను మునిసిపల్ కమిషనర్ చింతా వేణు పంపిణీ చేశారు. మునిసిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య, వాటర్ వర్క్స్, ఎలక్ట్రీషియన్ సిబ్బందికి వర్షాకాలం, చలికాలంలో రక్షణ కోసం రెయిన్‌కోట్స్, ఆప్రాన్‌లను అందజేశారు. అలాగే ప్రధాన రహదారుల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు రేడియం స్టిక్కర్లతో ఉన్న ఆప్రాన్‌లు ధరించాలని కమిషనర్ సూచించారు. మునిసిపాలిటీని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ బండారు వెంకట్రావ్, సిబ్బంది పాల్గొన్నారు.

మధిర కోర్టులో ఖాళీలను భర్తీ చేయాలి

మధిరటౌన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మధిర కోర్టులో సిబ్బంది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని మధిర బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయాధికారి రాజగోపాల్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. మధిర కోర్టులో సిబ్బంది భర్తీతోపాటు నూతన కోర్టు భవనాలకు నిధులు మంజూరై శంకుస్థాపన కూడా జరిగిందని పనులు త్వరగా ప్రారంభం అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందచేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని న్యాయవాదులు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోజెడ్ల పుల్లారావు, న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, కట్టా పూర్ణచందర్‌రావు, గోపాల్, సుబ్రహ్మణ్యం, మోహన్‌దాస్ పాల్గొన్నారు.

భీమవరం హరిజనవాడ గ్రామ పేరు మార్పు

ఎర్రుపాలెం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని భీమవరం హరిజనవాడ గ్రామం పేరును ప్రజల అభీష్టం మేరకు విద్యానగర్‌గా మారుస్తు ప్రభుత్వం గెజిట్‌ను విడుదల చేసినట్టు ఎంపీడీవో బి.సురేందర్ తెలిపారు ఇకపై ఆ గ్రామానికి సంబంధించిన కార్యాకలాపాలన్ని విద్యానగర్ పేరుతోనే ఉంటాయని తెలిపారు. ఆ గ్రామంలో విద్యావంతులు అధికంగా ఉండడం వల్ల విద్యానగర్‌గా పేరు మార్చలని గతంలో గ్రామస్థులు పలుమార్లు విన్నవించడంతో గెజిట్ విడుదలైనట్టు ఆయన తెలిపారు. పేరు మార్చేందుకు కృషిచేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీవో గంధం శ్రీలక్ష్మి, మధిర సూపరింటెండెంట్ శ్రీదేవిప్రసాద్, ఏపీవో నాగరాజు, సెక్రటరి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాణదాతలకు ప్రణామాలు..!

సత్తుపల్లిరూరల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు సేవలు అందిస్తోన్న క్రమంలో వైద్యాన్ని వృత్తిగా కాకుండా బాధ్యతగా తీసుకోవాలని ఫొటో, వీడియోగ్రాఫర్ల జిల్లా కార్యదర్శి కనకారావు అన్నారు. సుమాంజలి రాము, పాషా, హరేంద్రనాథ్, కల్కి వెంకటేశ్వరరావు, సుబ్బారావు, రాంబాబు, మూర్తి, నరేష్, నరసింహారావు, కిరణ్ పాల్గొన్నారు.

తల్లాడ, జులై 1 (ఆంధ్రజ్యోతి): లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తల్లాడలో మంగళవారం డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. లయన్స్‌క్లబ్ నిర్వాహకులు దారా శ్రీనివాసరావు, బెల్లంకొండ ఆంజనేయులు, కోడూరు నాగేశ్వరరావు, కటికి వెంకటేశ్వరరావు, దగ్గుల రాజశేఖరరెడ్డి, అనుమోలు సర్వేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి, దాసరి శ్రీనివాసరావు, మూలగుండ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైరా, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వైరాలో మంగళవారం డాక్టర్స్‌డే వేడుకలను నిర్వహించారు. లయన్స్ క్లబ్, గ్రేట్ విజన్ లయన్స్‌క్లబ్, శ్రీవాసవీ క్లబ్‌ల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులను వేర్వేరుగా శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

కల్లూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వైద్యుల దినోత్సవం సందర్భంగా కల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పలువురు వైద్యులను ఘనంగా సన్మానించారు. ఏఐటీయూసీ నాయకులు దామాల దయాకర్, వేము రాంబాబు, లయన్స్‌క్లబ్ తరుపున చలువాది నగేష్,



ప్రభుత్వ దాక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

చారుగుండ్ల అచ్యుతసీతారామారావు, కొప్పురపు నరిసింహారావు, గుర్రం వెంకటేశ్వరరావు, గుంగుల నారాయణరావు కిన్నెర ఆనందరావు పాల్గొన్నారు.

మధిరటౌన్, జులై 1 (ఆంధ్రజ్యోతి): డాక్టర్స్ డే వేడుకలను మంగళవారం మధిరలో ఘనంగా నిర్వహించారు. మధిరలో అత్యంత సీనియర్ వైద్యులు డా. వాసిరెడ్డి రామనాధంతోపాటు డా. వాసిరెడ్డి సతీష్, డా. శ్రీదేవి లను మధిర సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

పెనుబల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): పెనుబల్లిలో డాక్టర్స్‌డే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుబల్లి సీహెచ్‌సీలో ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, అర్థోపెడిక్ డాక్టర్ వరుణ్‌లను సన్మానించారు. యోగా మాస్టర్ రామకృష్ణ, అచ్యుత, రమ్య, నారాయణమ్మ, సీహెచ్‌సీ సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు చాంద్‌పాషా, బాబూరావు, టీవీ.రామారావు పాల్గొన్నారు.

ఈదురుగాలులతో భారీవర్షం

నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

ఏన్కూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ఏన్కూరులో రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీవర్షం కురిసింది. అక్కడక్కడ విద్యుత్ స్థంభాలతోపాటు చెట్లు నేలకొరిగాయి. దీంతో రాత్రి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ప్రధానసెంటర్‌లో చెట్టు కూలి రోడ్డుపై పడింది. గురుకుల పాఠశాలలో చెట్లు, విద్యుత్ స్థంభాలు పడిపోయాయి రాత్రి కురిసిన వర్షానికి పత్తి పంటలకు ప్రాణం పోసినట్టయింది. దీంతో రైతులు ఎరువులు, పాట్లు చేసే పనుల్లో నిమగ్నమయ్యారు.

యూరియా కొరత లేదు

» జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

పెనుబల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ధనసిరి పుల్లయ్య అన్నారు. మంగళవారం పెనుబల్లి రైతువేదికలో రైతునేస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నానోయూరియాను జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. అనంతరం సత్తుపల్లి డివిజన్‌లో ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాల యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఐదుమండలాల వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మంగలితండాలో టైర్లో నీటిని తొలగిస్తున్న వ్యక్తి

కారేపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామపంచాయతీలలో ప్రజలు తమ ఇంటి పరిసరా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేకుంటే అంటువాధ్యులు వ్యాపిస్తాయని మండల పంచాయతీ రాజ్ శాఖాధికారి రవీంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలలో డ్రైడే కార్యక్రమంలో భాగంగా పారిశధ్య పనులపై ఆయా గ్రామలకు చెందిన ప్రజలుకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వర్షాలకు ఇండ్లల్లో నీరు నిల్వలేకుండ చూడాలన్నారు. ప్రధానంగా వాహనటైర్లు, ముతపడిన నీటి తోట్లల్లో నీరులేకుండా చూడాలని అలాగే ఇంటి పరిసరాప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యదర్శులు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అష్టకష్టాలు

ముదిగొండ, జూలై 1 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పలు గ్రామాల్లో అకాలమరణం చెందిన పలువురు బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. అనంతరం వెంకటాపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అధికార పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్కటీ కూడా సరిగా అమలుచేయడం లేదని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కేసీఆర్ పాలనలో విద్యకు పెద్దపీట వేసి గురుకులాల అభివృద్ధికి ఎంతో కృషిచేశారని పేర్కొన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ హరిప్రసాద్, మాజీ రైతుబంధు మండల కన్వీనర్ పోట్ల వెంకటప్రసాద్, నాయకులు తోట ధర్మా, కోటి అనంతరాములు, బత్తుల వెంకట్రావ్, ఖాజా, కిరణ్, వీరస్వామి పాల్గొన్నారు.

ఆశాల నూతన కార్యవర్గం ఎన్నిక

కల్లూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మంగళవారం పీహెచ్‌సీ పరిధిలో ఆశాల నూతన కార్యవర్గంఎన్నిక జరిగింది. ఆశాల సంఘం నాయకురాలు గద్దల సమాధానం అధ్యక్షతన నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఉపాధ్యక్షురాలుగా కోటమ్మ, సహాయ కార్యదర్శిగా ఎం సునీత, సహాయ కార్యదర్శులుగా మారుతి యశోద, వసంత, కోశాధికారిగా కామేశ్వరీ ఎన్నిక కాగా, కమిటీ సభ్యులుగా ప్రేమారాణి, లక్ష్మి, సుజాత, సనీత, ప్రభావతి, సుగుణ, లక్ష్మీకాంతం ఎన్నికయ్యారు.

వారంలో రెండు రోజులు ఫిజియోథెరపీ

కారేపల్లి జూలై 1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని విద్యవనురల కార్యాలయంలో ప్రతి వారంలో రెండు రోజులపాటు ఫిజియోథెరిపి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఫిజియోథెరిపిస్టు రత్తమ్మ, ఐఈఆర్‌పి శైలజ తెలిపారు. మంగళవారం ఫిజియోథెరిపి కార్యక్రమంలో పాల్గొన్నవారు. మాట్లాడుతూ.. ప్రతివారంలో మంగళవారంతోపాటు శుక్రవారం కూడా ఫిజియోథెరిపి కార్యక్రమం నిర్వహించడం జరుగుతందన్నారు. ఈ విషయాన్ని గమనించి ఫిజియోథెరిపి చేయించుకుంటున వారు కార్యాక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. గతంలో వారంలో మంగళవారం మాత్రమే నిర్వహించే వారమని, ఇప్పుడు శుక్రవారం కూడా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

యథావిధిగా టీడీపీ మండల, గ్రామ కమిటీలు

కారేపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఇదివరకే ఏర్పాటు చేసిన టీడీపీ మండల, గ్రామ కమిటీలు యథావిధిగా కొనసాగుతున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోలూరి రామారావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో పోలూరి మాట్లాడుతూ.. జిల్లా బాధ్యులు ఎవరు పడితేవారు నూతన కమిటిలు వేసుకుని ప్రచారం చేసుకుంటే వాటిని నాయకులుగానీ, కార్యకర్తలు గానీ పట్టించుకోద్దన్నారు. మండలంలో తన ఆధ్వర్యంలో పలుగ్రామాల్లో తిరిగి650కిపైగా పార్టీ సభ్యుత్వాన్ని నమోదు చేసి జిల్లా కమిటికి పంపించినట్లు సూచించారు. జిల్లా కమిటిలు, జిల్లా అధ్యక్షులు, వైరా నియోజకవర్గ కన్వీనర్ ఆధ్వర్యంలో త్వరలో కమిటిలు ఏర్పాటు చేసేఅవకాశం ఉందన్నారు. అప్పటివరకు తన నాయకత్వంలోనే టీడీపీ కమిటి కొనసాగుతుందన్నారు. త్వరలో జరగనున్న



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో పలు పంచాయతీలలో పార్టీ అభ్యర్థులను రంగంలోకి దించి గెలిపించుకుంటమన్నారు.టీడీపీ బలోపేతంగానే ఉందని కార్యకర్తలు నిరుత్సాహపడవద్దని పిలుపునిచ్చారు. మండల పార్టీ కార్యదర్శి బోడ మంగీలాల్, రైతు సంఘం అధ్యక్షులు దూదిపాళ్ళ భాస్కర్‌రావు, సీనియర్ నాయకులు అలేం వెంకటేశ్వర్లు, ఉన్నం నాగేశ్వరరావు, వేమూరి కోటచారిపాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ

రైతులు నానో యూరియానే వాడాలి

చింతకాని, జూలై 1 (ఆంధ్రజ్యోతి): రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియా వాడకాన్ని పెంచాలని మధిర ఏడీఏ స్వర్ణ విజయచంద్ర సూచించారు. మంగళవారం మండల పరిధిలోని నాగులవంచ రైతువేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా నానో యూరియా వాడకం వల్ల కలుగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి నారుమళ్ల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విత్తన శుద్ధి చేసే విధానాన్ని వివరించారు. ఏవో సోములపల్లి మానస, ఏఈవోలు కళ్యాణి, కార్తీక్ రైతులు పాల్గొన్నారు.

అంధకారంలో ఏన్కూరు

ఏన్కూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ఏన్కూరులో వీధిలైట్లు లేక ప్రజలు చీకట్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన కూడలి, తిమ్మరావుపేట, కొత్తగూడెం, ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారులతో పాటు గ్రామల్లోని వీధులు చిమ్మ చీకటలో మగ్గుతున్నాయి. రాత్రి వేళల్లో గ్రామస్థులు చీకట్లో బయటకు రావాలంటే ఇబ్బంది పడుతున్నారు. అక్కడక్కడ మాత్రమే లైట్లు వెలుగుతున్నాయి. పూర్తిస్థాయిలో వెలగకపోవడంతో రహదారులు అంధకారంలో దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా బస్టాండ్ పరిసరాల లైట్లు వెలగక చిమ్మ చీకటిగా ఉంటుంది. దీంతో ప్రయాణీకులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు బస్సులు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు ఇళ్లకు వెళ్లడానికి చీకట్లో ఇబ్బంది కలుగుతోంది. పంచాయతీ అధికారులు వెంటనే లైట్లు ఏర్పాటుచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించాలి



డీఈఈకి వినతిపత్రం అందజేస్తున్న బొంతు రాంబాబు

వైరా, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వైరా రిజర్వాయర్ కుడి, ఎడమకాల్వల ఆయకట్టుకు సాగునీరు విడుదల షెడ్యూల్‌ను ప్రకటించాలని కోరుతూ నీటిపారుదలశాఖ డీఈఈ పి.శ్రీనివాస్‌కు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ.. నాగార్జున్‌సాగర్, కృష్ణా నది, వైరా రిజర్వాయర్ పరివాహక ప్రాంతాల్లో ఆశాజనకంగా వర్షాలు కురుస్తున్నందున వెంటనే వైరా ఆయకట్టులో సాగునీరు విడుదల షెడ్యూల్‌ను ప్రకటించాలని కోరారు. రిజర్వాయర్ నీటిమట్టం 16అడుగులుగా ఉన్నందున తక్షణమే వరినారుమళ్లకు నీరు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం వరినాట్లు ఆలస్యం కావడంతో దిగుబడులు తగ్గి రైతులు నష్టపోయారని గుర్తుచేశారు. అందువలన వెంటనే నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించాలని కోరారు.

పొంగిన వాగులు.. స్తంభించిన రాకపోకలు

కల్లూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి) గడచిన రెండు రోజులగా కురుస్తున్న వర్షాలతో కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో ప్రధాన రహదారులపై రాకపోకలకు అంతరాయం కలిగింది. పుల్లయ్యబంజర గ్రామ సమీపాన గల వాగు నిర్మాణంలో ఉంది. ఈ వాగులో నీటి ప్రవాహాన్ని మళ్లించేందకు గుత్తేదారు ఏర్పాటు చేసిన డైవర్షన్ కట్ట నీటి ప్రవాహం పెరిగి చిన్న పాటి వరద ఉధృతికి మంగళవారం స్వల్పంగా గండిపటంతో కల్లూరు టు పుల్లయ్యబంజర గ్రామాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఆయా గ్రామాల్లో ప్రధాన రహదారులపై అధిక లోడింగ్‌తో టిప్పర్లు తిరగటంతో రహదారులు ధ్వంసమైనాయి. దీంతో ప్రజలు ఇబ్బందుల పడుతున్నారు. పుల్లయ్యబంజర వాగులో డైవర్షన్ కట్టను గుత్తుదారుడు మర్మత్తులు వెంటనే చెపట్టినందున ఆయా గ్రామాలకు రాకపోకలు తిరిగి కోనసాగాయి.

తల్లాడ, జూలై1(ఆంధ్రజ్యోతి): తల్లాడ మండలంలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజామున వరకు కురిసిన భారీవర్షానికి మండలంలోని గంగదేవిపాడు వాగు పొంగి ప్రవహించింది. దీంతో మండలంలోని నూతన్‌కల్-వెంగన్నపేట గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి భారీ వర్షానికి ఎగువ నుంచి వరద ప్రవాహం పోటెత్తడంతో గంగదేవిపాడు వాగు పొంగి ప్రవహించింది. గంగదేవిపాడు వాగుపై వంతెన నిర్మాణదశలో ఉంది. వాగు వరద ఉధృతికి సుమారు 12 గంటలపాటు రాకపోకలు స్థంభించిపోవడంతో వివిధ గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.



నీటి ఉధృతికి డైవర్షన్ కట్ట తెగిన దృశ్యం

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎర్రుపాలెం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వ్యాధుల పట్ల అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్సీడీ(అసంక్రమణ వ్యాధుల) అధికారి డాక్టర్ రామారావు అన్నారు. మండలంలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలతో ఏర్పాటుచేసినసమావేశంలో అసంక్రమణ వ్యాదులను ఉద్దేశించి మాట్లాడారు. అసంక్రమణ వ్యధులైన బీపీ, చక్కెరవ్యాధి, నోరు, బ్రెస్ట్, గర్భకోశ ముఖద్వారా క్యాన్సర్లపై అహాహన పెంపొందించుకుని ప్రజలకు కూడా వీటిపై చైతన్యం కలిపించాలన్నారు రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ 30ఏళ్లు పైబడిన వారందరికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వారందరికి పరీక్షలు నిర్వహించి అవవరాలను ఎన్సీడీ ఆన్‌లైన్, ఆయుష్మాన్ భారత్ పోర్టల్‌లో పొందుపరిచే పద్ధతిని సవివరంగా శిక్షణ ఇచ్చారు రోగనిర్ధారణ అయిన వారికి మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్‌కు మందులు పంపిణీచేయాలని, వాటిని క్రమ పద్ధతిలో వాడేలా ప్రోత్సహిచాలని సిబ్బందికి తెలిపారు. అనుమానతి క్యాన్సర్‌రోగులను నిర్ధారణ చికిత్స కొరకుఉ రిఫరల్ సెంటర్స్‌కు ఆలస్యం చేయకుండా పంపించాలని, తద్వారా క్యాన్సర్ బారిన పడకుండా జరిగబోయే నష్టాన్ని కొంత వరకు తగ్గించవచ్చని తెలిపారు.



మాట్లడుతున్న ఎన్సీడీ అధికారి డాక్టర్ రామారావు